VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు ఒక అణా రిజిస్టరు నెం A 193

విశాలాంధ్ర

705738

సంపుటి 5 ★ విజయవాడ గురువారం జూలై 5, 1956 ★ సంచిక 82

నైరోబీనుంచి శాలిస్బరీకి శ్రీ రాధాకృష్ణ పయనం

నైరోబీ, జూలై 4

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటిక్కడనుంచి దక్షిణ రొడీషియాలోని శాలిస్బరీనగరానికి బయలుదేరారు. అక్కడనుంచి ఆయన తూర్పు ఆఫ్రికాకు వెడతారు.

కర్నూలులో ఆగస్టు 15 న ఆంధ్రదేశ సరకుల ప్రదర్శనం

కర్నూలు, జూలై 4

ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలలో తయారైన వస్తువులప్రదర్శనాన్ని కర్నూలులో ఏర్పాటు చేస్తారని పరిశ్రమలమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడు తెలియజేశారు.

భాషారాష్ట్రాలకుమార్గదర్శకులైనఆంధ్రులకుమహారాష్ట్రులబేజేలు

విశాలాంధ్ర కమ్యూనిస్టుమహాసభలో శ్రీ వి.డి. దేశపాండే సౌహార్దసందేశం

యావద్భారతానికి తెలుగువారు ఆదర్శప్రాయంగా వ్యవహరించగలరని ఆశాభావం

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాదు, జూలై 3

భాషారాష్ట్ర ఉద్యమంలో మార్గదర్శకులవడమే కాకుండా సంయుక్త మహారాష్ట్ర విషయంలో కూడా ఎంతో సానుభూతి సహకారాలు చూపిన తెలుగు ప్రజలకు మహారాష్ట్రులు అభినందన లందజేస్తున్నారని మహారాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు, హైద్రాబాదు శాసనసభ ప్రతిపక్ష నాయకుడు అయిన శ్రీ వి. డి. దేశపాండే నేడు విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభలో సౌహార్ద సందేశం విని పిస్తూ పేర్కొన్నారు.

విశాలాంధ్ర కమ్యూనిస్టు మహాసభ నేడు తిలక్ మెమోరియల్ హాలులో రెండవ రోజున సమావేశమైంది. ఉదయం తొమ్మిది గంటలకు మహాసభ ప్రారంభం కాగానే శ్రీదేశపాండే సౌహార్ద ప్రతినిధిగా వచ్చి తమ సందేశాన్ని వినిపించారు.

తెలుగు ప్రజలు చిరకాలంగా నాశిస్తున్న విశాలాంధ్ర, మహారాష్ట్ర ప్రజల చిర స్వప్నమయిన సంయుక్త మహారాష్ట్ర త్వరలోనే రూపొందుతున్నాయని, దీనితోపాటు మన బాధ్యతలు కూడా ఇనుమడిస్తాయని శ్రీ దేశపాండే అన్నారు.

విశాలాంధ్రలో భాషా విషయాలు అల్పసంఖ్యాకులు చాలామంది వున్నారనీ, వారికి తగు రక్షణలను, హామీలను కల్పించడం విషయంలో విశాలాంధ్ర కమ్యూనిస్టు పార్టీ యావద్భారతానికి ఆదర్శప్రాయంగాగలదని ఆయన ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

అటు ఆంధ్రలోను ఇటు తెలంగాణాలోనూ కూడా వెనుకబడిన ప్రాంతాలు చాలా వున్నాయనీ, వాటి అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధను వహించికూడా విశాలాంధ్ర కమ్యూనిస్టుపార్టీ అందరికీ మార్గదర్శకం కాగలదని ఆశిస్తున్నామన్నారు.

విశాలాంధ్ర సంగతి తనకు పూర్తిగా తెలియదు కాని, మహారాష్ట్రంలోమాత్రం కొంతకుంటి అభివృద్ధి నిరోధకులు ప్రజలను చీల్చడానికి ప్రయత్నిస్తున్నారనీ, మహారా అటువంటివారు ఇక్కడకూడా వుండవచ్చునని అన్నారు. అందుకని మనం ప్రజోద్యమాన్ని పటిష్టంచేసి అభ్యుదయ నిరోధకుల కుట్రలను ఓడించవలసివుందన్నారు.

భారత కమ్యూనిస్టు ఉద్యమంలో విశాలాంధ్ర కమ్యూనిస్టుపార్టీ చాలా పెద్దభాగమనీ, అందుకని మిగతా ప్రాంతాలవారు దీన్నిచూసి ఉత్తేజితులయేలాగ వర్తించవలసిందనీ, అలా వర్తించగలరనే ఆశిస్తున్నామనీ అన్నారు.

బొంబాయిరాజధానిగా సంయుక్త మహారాష్ట్ర సాధనకు తాము త్వరలో ఐక్యసంఘటనను నిర్మించనున్నట్లు చెప్పారు.

భారతదేశంలో లోగడ హైద్రాబాద్ లీవనైవనాటి సంఘటనకు ఎంతో ప్రాముఖ్యంవుందో విశాలాంధ్రనిర్మాణానికి కూడా అంతే ప్రాముఖ్యం వుండన్నారు.

తానిటీవల మహారాష్ట్రంలో పర్యటించినప్పుడు ఎక్కడికి వెళ్ళినా మహారాష్ట్రులు ఆంధ్ర ప్రజల నభినందించి వారి కరవడిని అనుసరించడానికి తాము సంకల్పించినట్లు చెప్పుకొచ్చారన్నారు.

మహారాష్ట్ర - సంయుక్త మహారాష్ట్ర సమన్వయ కమిటీల తరఫున ఆయన విశాలాంధ్ర కమ్యూనిస్టుమహాసభకు అభినందనలందజేశారు.

తర్వాత విశాలాంధ్ర అవతరణ తీర్మానంమీద చర్చ ప్రారంభమైంది. అనేకమంది ప్రతినిధులు తమ తమ సవరణలమీద ప్రసంగించారు. ఈ తీర్మానంమీద చర్చ సాయంత్రం కూడా కొనసాగుతుంది.

నిర్మాణ సమస్యలపై తీర్మానం లేవుచర్చకు రాగలదనుకొంటున్నారు.

ఫిలిప్పీన్స్‌లో అమెరికా సైనికస్థావరాల విస్తరణ

మనీలా, జూలై 3

ఫిలిప్పీన్స్ దీవులలోని అమెరికా సైనిక స్థావరాలను యింకా బలపర్చరం చేసేందుకు అమెరికా, ఫిలిప్పీన్స్ ప్రభుత్వాలు నేడు ఒప్పందం చేసుకొన్నాయి.

హైద్రాబాద్ ఆంధ్ర వుద్యోగుల చర్చలు

రాష్ట్రప్రభుత్వాల ఆదేశం

హైద్రాబాద్, జూలై 3

హైద్రాబాద్‌లో ముఖ్యంగా తెలంగాణా భాగంలోని ప్రభుత్వ పరిపాలనా విధానం, ఉద్యోగుల విషయాలు, బాధ్యతలూ తెలుసుకొనేటందుకు ఆంధ్ర హైద్రాబాద్ రాష్ట్ర ప్రభుత్వశాఖల ప్రధానాధికారులు సమావేశం కావడానికి అవకాశం కలిగించాలనే ఆంధ్రప్రభుత్వ ప్రతిపాదనను హైద్రాబాద్ ప్రభుత్వం అంగీకరించింది.

ఆంధ్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వశాఖల ప్రధానోద్యోగులను హైద్రాబాద్ రాష్ట్రంలోని తమ ప్రతి వుద్యోగులను కలుసుకోవలసిందిగా ఆజ్ఞాపించింది.

సాధ్యమైనంతవరకు ఈ సమావేశాలు హైద్రాబాద్‌లోనే జరుగుతాయి.

అటువంటి సమావేశాలకు తోడ్పడవలసిందని హైద్రాబాద్ ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ శాఖల అధికారులకు ఆదేశించింది. సరాసరి ఉత్తరప్రత్యుత్తరాలు నడపడానికి, కావలసిన సమాచారం అందచెయ్యడానికి అధికారం ఇవ్వబడింది.

గూడూరు పింగాణీ ఫ్యాక్టరీ విస్తరణ పథకం

రెండున్నరలక్షల ఖర్చుతో అమలు జరుపుతామని శ్రీ కళా వెంకట్రావుగారి ప్రకటన

కర్నూలు, జూలై 4

రెండు లక్షల అరవయ్యారువేల రూపాయల వ్యయంతో గూడూరు పింగాణీ ఫ్యాక్టరీని విస్తరింప చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించింది. పోర్సలీన్ ఇన్సులేటర్ల తయారీకి రెండు లక్షల రూపాయలతో ఆవం నిర్మిస్తారు. ఇతర రకాలైన పింగాణీ సామానులు తయారు చెయ్యడానికి మరో 66 వేలరూపాయలతో రెండు ఆవాలను నిర్మిస్తారు.

వీటి నిర్మాణాన్ని పర్యవేక్షించడానికి బ్రిటిష్‌నిపుణుడొకరు త్వరలో గూడూరు వస్తారని, పరిశ్రమలమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడిక్కడ పత్రికావిలేఖరులకు చెప్పారు. ఫ్యాక్టరీని ఈ విధంగా పెంచడం వల్ల ఏటా జరిగే ఉత్పత్తిని రెండున్నర లక్షల పౌనుల నుండి ఆరు లక్షల పౌనులకు పెంచగలుగుతామన్నారు. పింగాణీ శానిటరీ సామాన్లు డిమాండును ఫ్యాక్టరీఇపుడు తీర్చుకోలేకుండా వుందన్నారు. ఇన్సులేటర్లకు, ఇతర పింగాణీ పాత్రలకు ఇపుడు దేశంలో మంచి గిరాకీ వుందని, అందుచేత గూడూరు ఫ్యాక్టరీకి మంచి భవిష్యత్తు వుంటుందని అన్నారు.

బందరు కెమికల్స్ కంపెనీ అభివృద్ధి

జర్మన్ నిపుణుని సూచన

కర్నూలు, జూలై 4

బందరులోని నేషనల్ కెమికల్స్ కంపెనీని రెండు లక్షల రూపాయల ఖర్చుతో అభివృద్ధి చేసినట్లయితే, దానిని లాభసాటి వ్యవహారంగా చేయవచ్చునని, ఆ కంపెనిని సందర్శించిన జర్మన్‌నిపుణుడొకరు చెప్పినట్లుమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడు చెప్పుకొంటారు.

విద్యాసంస్థలలో రసాయనిక పదార్థాలకు చాలా గిరాకీ వుందని, ఇట్టి వస్తువులు తయారుచేసే కంపెనీలు మన దేశంలో ఎక్కువగా లేవని వెంకట్రావుగారన్నారు.

మాస్కో కి హామర్షెల్డ్ రాక

మాస్కో, జూలై 3

ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి హామర్షెల్డ్ మాస్కో వచ్చారు. సోవియట్ అధ్యక్షులైన మార్షల్ వొరోషిలోవ్‌ని ఆయన ఈవేళ కలుసుకుంటారు.

రష్యా రాయబార ఉద్యోగికి అమెరికా నుండి బహిష్కరణ

వాషింగ్టన్, జూలై 3

అమెరికాలోని సోవియట్ రాయబార కార్యాలయానికి చెందిన ఉపసైనిక ప్రతినిధిఅయిన కర్నల్ ఇవాన్ బుబ్నోవ్‌ని దేశంలోనుంచి బహిష్కరించారని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

ఆయన సాగిస్తున్న చర్యలనుబట్టి ఆయనను దేశంలోఉంచడానికి వీల్లేదని ఈ ప్రకటనలో ఆరోపించారు.

స్వదేశానికి షెపిలోవ్ పునరాగమనం

మాస్కో, జూలై 3

ఈజిప్ట్, పడమటి ఆసియాదేశాల ప్రభుత్వాలతోనూ, గ్రీసు ప్రభుత్వంతోనూ సంప్రతింపులు జరిపి, సోవియట్ విదేశాంగమంత్రి షెపిలోవ్ నిన్న మాస్కోకు తిరిగివచ్చారు.

బలప్రయోగం మానాలని రష్యా ప్రతిపాదన

నిరాయుధీకరణ సంఘంలో చర్చ

న్యూయార్క్, జూలై 3

తమ తమ అంతర్జాతీయ వ్యవహారాలలో బలప్రయోగాన్ని ప్రపంచ రాజ్యాలన్నీ చిత్తశుద్ధితో విసర్జించాలనీ, అణు హైడ్రోజన్ ఆయుధాలను ఉపయోగించడం మానుకోవాలనీ సోవియట్ ప్రభుత్వం నేడొక ప్రతిపాదన చేసింది.

నేడు ప్రారంభమయిన ఐ. రా. స. నిరాయుధీకరణ సంఘం సమావేశంలో సోవియట్ ఉప విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో ఈ ప్రతిపాదన ప్రవేశపెట్టారు. ఐ. రా. స. సభ్యులందరూ ఈ రెండు నిషేధాలూ పాటించవలసిందిగా ఆదేశించాలని వీరు కోరారు.

అణ్వాయుధ పాటవపరీక్ష ప్రయోగాలను పూర్తిగా నిషేధించాలని భారత ప్రభుత్వం చేసిన సూచనను తాను బలపరుస్తున్నానని ఆయన అన్నారు.

అమెరికా, బ్రిటన్, సోవియట్, ఫ్రాన్స్, కెనడా ప్రతినిధులతో కూడిన నిరాయుధీకరణ ఉపసంఘం లండనులో చర్చలు జరిపినప్పుడు పశ్చిమరాజ్యాలు నాలుగూ కలిసి సూచించిన నిరాయుధీకరణ సూత్రాలను అవి అరిగిపోవే సమావేశాలలో ప్రతిపాదించాయి. ఆ నాలుగు రాజ్యాల తరఫున బ్రిటిష్ ఉపవిదేశాంగమంత్రి ఆంథోనీ నట్టింగ్ వాటిని ప్రతిపాదించాడు.

వట్టో వాదం ఈ సమావేశంలో తన అభిప్రాయాలను తెలుపుకో వలసిందిగా భారతదేశాన్ని ఆహ్వానించడానికి సమావేశం నేడు నిర్ణయించింది. కొమింటాంగ్ ప్రతినిధి ఒక్కడే దీనిని వ్యతిరేకించాడు.

ప్రపంచ శాంతి సమితిని రద్దుచేసే సమస్య లేదు

ఇటీవల వెలువడిన ఊహాగానాలను ఖండిస్తూ శ్రీ రమేష్‌చంద్ర స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 3

అంతర్జాతీయ ఉద్రిక్తత చాలవరకు తగ్గినందున ప్రపంచ శాంతి సమితిని రద్దు చేస్తారా అని నేడిక్కడ అఖిలభారత శాంతి సంఘం కార్యదర్శి శ్రీ రమేష్ చంద్రను ప్రశ్నించగా అలాంటిదేమీ లేదని ఆయన నొక్కి చెప్పారు.

పారిస్‌లో ప్రపంచశాంతి సమితి సమావేశానికి హాజరై శ్రీ రమేష్ చంద్ర ఇటీవలనే తిరిగివచ్చారు. వచ్చే ఏడాది ప్రపంచశాంతి మహాసభను పెద్ద ఎత్తున జరపాలని పారిస్ సమావేశం నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

శాంతి సమితిని రద్దు చేస్తారంటూ ఇటీవల పాశ్చాత్యదేశాల పత్రికలలోనూ, భారతదేశ పత్రికలలోనూ వచ్చిన ఊహాగానాలను గురించి అడ్డగా, అలాంటిదేమీ జరగదని శ్రీ రమేష్‌చంద్ర జవాబు చెప్పారు. ఇంకా ఇలా అన్నారు:

"ప్రపంచంలో శాంతి నెలకొంటుందనే హామీవుంటే, శాంతి ఉద్యమం తప్పక రద్దుచేయబడుతుంది. కాని పరిస్థితి ఆ విధంగాలేదు. కలకత్తాలోను, కాశ్మీర్‌లోనూ అణుధార్మిక వర్షం పడుతోందంటున్నారు. సైనిక కూటములు అలాగేవున్నాయి. అణ్వస్త్రాల తయారీ కొనసాగుతోంది. ఇవన్నీ జరుగుతుండగా, యుద్ధ ప్రమాదం లేదని ప్రజలు భావించలేరు.

"అంతేగాక, శాంతి ఉద్యమాన్ని ఈనాడు బలపర్చవలసిన అవసరం వుందని, ప్రపంచ శాంతి సమితి సమావేశంలో ప్రసంగించిన ప్రతి ఒక్కరూ చెప్పారు. ఈనాడు ప్రజలనూ, ప్రభుత్వాలనూ శాంతి కోసం సమీకరించడం ఇదివరకన్నా సులభమని, ఇదివరలో శాంతి ఉద్యమంపట్ల దురభిప్రాయాలు కలిగివున్నవారిలో ఇపుడు అంత దురభిప్రాయాలు లేవని వారన్నారు."

ఇదివరలో ప్రపంచ శాంతిసమితి సమావేశాలను పారిస్‌లో జరపడం అసాధ్యమయ్యేదని, అక్కడ ఇపుడు సమావేశం జరగడం, ఫ్రెంచి ప్రభుత్వం అందరికీ ధారాళంగా విసాలిస్వడం చూచినట్లయితే, ఉద్రిక్తత తగ్గిన విషయం, శాంతి ఉద్యమం పలుకుబడి పెరిగిన విషయం స్పష్టమవుతుందని అన్నారు.

ఆల్జీరియాలో యుద్ధం ఆపవలసిందని ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరుతూ ఫ్రెంచి శాంతి ఉద్యమం తీర్మానం చేసిందని, ఆల్జీరియా సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వం సూచించిన పంచసూత్ర పథకాన్ని ప్రాతిపదికగా చేసుకోవలసిందిగా సూచించిందని శ్రీ రమేష్‌చంద్ర తెలిపారు.

ఏ కూటములలో చేరని ఇండియా, యుగోస్లావియాల లాంటి దేశాల పాత్రను పారిస్ సమావేశంలో బాగా గుర్తించారని ఆయన చెప్పారు. ఇండియా పాత్రను హర్షించడమే గాక, ఇంకా ఎక్కువగా ఇండియా చొరవతో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారన్నారు.

సోవియట్ కూడా అణ్వస్త్ర పరీక్షలు జరుపుకున్నందున, దాన్ని కూడా ఖండించాలన్న సూచనను ఆయన దృష్టికితేగా, సోవియట్-అమెరికాలు అణ్వస్త్ర పరీక్షలు ఆపడానికి ఒప్పందం చేసుకోవాలని ప్రపంచ శాంతి ఉద్యమం, భారత ప్రభుత్వం కోరుతున్నవన్నారు. ఇందుకుసోవియట్ వెంటనేఅంగీకారం తెలిపిందన్నారు. ప్రపంచ శాంతి ఉద్యమంకూడా పరిస్థితులకు తగినట్లు కొత్త మార్గాలను అవలంబించి, ఇతర శాంతి శక్తులతో సహకారం నెరపడానికి శాయశక్తులా పని చేస్తుందన్నారు.

'బొంబాయిమహారాష్ట్రానిదేకాని మహారాష్ట్రులది మాత్రం కాదు'

డా. రామమనోహర్‌లోహియాఅభిప్రాయం

బొంబాయి, జూలై 3

"బొంబాయినగరం చెందేది మహారాష్ట్రకు గాని మహారాష్ట్రులకు కాదు" అని నేడిక్కడ సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ మనోహర్ లోహియా సోషలిస్టుపార్టీకి చెందిన మహిళల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

డాక్టర్ లోహియా తన వాదాన్ని వివరించుతూ యిలా చెప్పారు:

బొంబాయినగరం మహారాష్ట్రకు చెందవలసిందే. ఐతే మహారాష్ట్రంలో వుండే వివిధ ప్రజలసంఖ్య ఎలాంటి తారతమ్యాలను గుర్తించరాదు. మహారాష్ట్రంలోని వ్యవహారాలన్నీ మరాఠీ భాషలో జరగాలి. అంతేకంటే మహారాష్ట్రంలోని మహారాష్ట్రులకు ఇతరుల కంటే ఎలాంటి ప్రత్యేక అవకాశం వుండరాదు."

సంయుక్త మహారాష్ట్ర సాధన కోసం జరిగే పోరాటం ఎలాంటి స్వభావాన్ని కలిగివుండాలన్న ప్రశ్నకు డాక్టర్ లోహియా జవాబు చెపుతూ దౌర్జన్య చర్యలు, లూటీలు తదితర సాంఘిక వ్యతిరేక చర్యలను ప్రతిఘటించుతూ జనరల్ సమ్మెతో సహా ప్రజాపోరాటాన్ని ప్రారంభించినా తన కిష్టమేనన్నారు.

వాతావరణం

మద్రాసు, జూలై 4

జూలై ఆరవతేదీ ఉదయం వరకూ సూచన:

ఆంధ్రలోని కోస్తాజిల్లా లన్నింటిలో ఒక మోస్తరు వర్షాలనుండి భారీవర్షాలు వుంటాయి. గోదావరీ జిల్లాలలో అక్కడక్కడ జల్లులనుండి ఒక మోస్తరు వర్షాలు వుండవచ్చు.

భారత రాజధానిలో పంచశీల వార్షికోత్సవం

***

ఆరు అంతర్జాతీయ సంస్థల సంయుక్త ఆధ్వర్యాన గొప్పసభ

న్యూఢిల్లీ, జూలై 3

భారత రాజధాని ఢిల్లీలో పంచశీల ద్వితీయ వార్షికోత్సవం ఆరు అంతర్జాతీయ సంస్థల సంయుక్త ఆధ్వర్యాన జూన్ 28 వ తేదీన జయప్రదంగా జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు ఆసియా సమైక్యతా సమితి అధ్యక్షురాలైన శ్రీమతి రామేశ్వరి నెహ్రూ అధ్యక్షత వహించారు.

ఆరు సంస్థల పేర్లిని: అఖిలభారత శాంతిసమితి, భారత-చైనా మిత్రమండలి, ఐక్యరాజ్యాల సమితి ఢిల్లీ శాఖ, భారత-నేపాల్ మిత్రమండలి, ఆసియా సమైక్యసమితి, ఐక్యరాజ్య సమితి సంస్థల సమాఖ్య.

కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన ఈ సభకు ఢిల్లీలోని ప్రముఖ వ్యక్తులతోపాటు చైనా, వియత్నాం, కంబోడియా, ఇండోనేషియా, స్వీడన్ రాయబారులు, ఇంకా మరికొంతమంది విదేశ రాయబారులు హాజరయ్యారు.

భారతదేశంలో చైనా రాయబారి పాన్ షెన్-లీ సభలో ప్రసంగిస్తూ యిలా అన్నారు:

రెండు సంవత్సరాలక్రితం సరిగ్గా ఇదే రోజున భారత - చైనా ప్రధాన మంత్రులు మన ఉభయ దేశాల సంబంధబాంధవ్యాలకు ప్రాతిపదికగా చారిత్రాత్మక ప్రాముఖ్యతగల ఈ పంచశీల తత్వంపై సంతకాలు పెట్టారు. ఈ పంచశీల సూత్రాలు భారత చైనా దేశాల అశయాలకేగాక నేడు ప్రపంచంలోని ఇతరదేశాల ప్రయోజనాలకు కూడా అనుగుణ్యంగా వున్నాయి.

పంచశీలను మన ఉభయ ప్రభుత్వాలు అమలుజరపడం మూలంగా ఆర్థిక, సాంస్కృతిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో ఉభయ దేశాలు నేడు అతి సన్నిహితంగా సహకరించుకొంటూ తమ స్నేహ సంబంధాలను దృఢపరచుకొన్నాయి. అంతర్జాతీయ రంగంలో కూడా భారత - చైనాల సహకారం మరింత సన్నిహితమైంది.

భారత - చైనా దేశాలచే ప్రతిపాదింపబడిన ఈ పంచశీలాలు ప్రపంచంలోని అనేక దేశాలు గుర్తించడం మాని భారత - చైనా ప్రజలు చాలా సంతోషపడుతున్నారు. ముఖ్యంగా బాండుంగ్‌లో సమావేశమైన 29 ఆసియా - ఆఫ్రికా దేశాలు ఈ పంచశీలను బలపరచడం మరింత చెప్పుకోదగ్గది. పంచశీల శాంతిని అభిలషించే రాజ్యాలన్నింటి ఆశయంగా పరిణమించుతోంది. పంచశీల పలుకుబడి ఖచ్చితంగా రోజురోజుకూ పెరిగి తీరుతుంది.

సభలో పండిత సుందర్‌లాల్, కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ రాధారమణ, వి. పరమేశ్వరన్ తదితరులు పంచశీల ప్రాముఖ్యతను వివరించుతూ ప్రసంగించారు.

సభకుముందు రేడియోనిందుజరిగింది.

ఐక్యరాజ్యసమితి సంస్థల సమావేశంలో పాల్గొని శ్రీ కొత్త రఘురామయ్యగారు మద్రాసు తిరిగి వచ్చారు.

సందేశం

(జులై సంచిక)

వెలువడింది

ఇందులో

- ఐక్య సంఘటన నిర్మాణానికి అపూర్వ అవకాశాలు.
  (పాలఘాట్ పార్టీ మహాసభలో కేంద్ర కమిటీ సమర్పించిన నివేదికలోని భాగం)
- భారత - చైనా దేశాలలో ప్రణాళికా రీతులు.
  — అజిత్‌దాస్ గుప్త
- సోవియట్ - యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీలమధ్య సంబంధాలపై అధికార ప్రకటన.
- విభిన్న ఆలోచనా ధోరణులకు అవకాశమిస్తేనే సాహిత్య, విజ్ఞాన కళా వికాసం సాధ్యం.
  — లూటింగ్ - ఈ
  (చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రచార శాఖాధ్యక్షుడు)
- విజయవాడలో కమ్యూనిస్టుపార్టీ నిధివసూళ్ల అనుభవాలు.
  — తిమ్మన పోతరాజు

మేనేజరు

1956 జూలై 5 గురువారం
దుర్ముఖినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ
ద్వాదశి రా. 8-22
కృత్తిక వ. 2-59

విశాలాంధ్ర

గురువారం 5-7-56

ఎన్నికలలో మార్కింగ్ పద్ధతి

"బ్యాలెట్ కాగితాలపైన

అందరి అభ్యర్థులపేర్లు అచ్చు వేయించి తమకునచ్చిన అభ్యర్థి పేరుకు ఎదురుగా వోటర్ల చేత గుర్తు పెట్టిస్తే బాగుంటుందన్న" సూచనను కలకత్తాలో సమావేశమౌతున్న ఆసురాష్ట్రాలఎన్నికోద్యోగులు చర్చించారు. ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సుకుమారసేన్, పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆమోదించిన పక్షంలో మొదట ఈపద్ధతిని పట్టణాలలో మాత్రం ప్రవేశపెట్టి దాని మంచి చెడుగులను పరిశీలిస్తామ"ని కూడా చెప్పారు.

మరొక ఎనిమిది నెలలలో భారతదేశమంతటా సాధారణ ఎన్నికలు జరుగనున్నవి. కనుక ఎన్నికలలో ఓటింగు పద్ధతి ఎలా ఉండాలి అనేది అత్యంత ప్రధానమైన సమస్య.

ప్రజాస్వామ్యవ్యవస్థకు ఈస్థాయిలో ఎన్నికలు పునాది. ప్రతి వ్యక్తి తన కిష్టమైన అభ్యర్థికి, స్వేచ్ఛగా ఓటు చేయగలగాలనీ, ఏ అభ్యర్థికి వోటు చేసిందీ అటు పోలింగు ఆఫీసరుకు కాని ఇటు అభ్యర్థులకు కాని తెలియరాదనీ, రహస్య ఓటింగు పద్ధతిలోని మూలసూత్రం. ఓటర్లపై అభ్యర్థులు అనేక రకమైన సాంఘిక, ఆర్థిక ఒత్తిడి ప్రయోగించేందుకు అవకాశమున్న నేటి సామాజిక వ్యవస్థలో ఇట్టిరక్షణ అత్యవసరం. కనుక రహస్య ఓటింగు పద్ధతి సరియైనదే.

ఇట్టి సరియైన పద్ధతిలోసైతం కొన్ని లోపాలు జరిగేందుకు అవకాశమున్నమాట వాస్తవం. ఓటర్లపై ఒత్తిడి తెచ్చి బ్యాలెట్ పేపర్లను బైటికి తెప్పించి ఎవరో ఒక వ్యక్తి వెళ్ళి, ఆ బ్యాలెట్ పేపర్లన్నిటినీ తనకిష్టమైన అభ్యర్థి పెట్టెలో వేయటం, గత ఆంధ్ర ఎన్నికలలో జరిగింది.

ఇట్టి లోపాలను తొలగించటానికిప్రభుత్వంపూనుకోవాలి. బ్యాలెట్ పేపరును ఓటరు బైటికి తీసుకుపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవచ్చు. అంతేగాని, మొత్తం రహస్య ఓటింగు పద్ధతికే స్వస్తి చెప్పి, బహిరంగంగా గుర్తుపెట్టేపద్ధతిని ప్రవేశపెట్టటం మాత్రం ప్రజాస్వామ్యానికి పూర్తిగావిరుద్ధం.

ఆంధ్రప్రభుత్వంమైనరుపంచాయితీలలో మార్కింగు పద్ధతిని అమలుజరిపింది. ఈపద్ధతి ననుసరించి, ప్రతిఓటరు, ఆతడువిద్యావంతుడైనా, నిరక్షరాస్యుడైనా ఎన్నికల ఉద్యోగిఎదుట, తాను ఏ అభ్యర్థికి ఓటు చేయదలచుకున్నదీ బహిరంగంగా చెప్పాలి. మిగతా అభ్యర్థుల ఏజంట్లు సైతం ఆ పక్కనే ఉంటారు. కనుక ఈపద్ధతిప్రకారం, ఓటరు ఎవరికి ఓటుచేస్తున్నదీ, అభ్యర్థులఏజంట్లకూ, ఎన్నికోద్యోగికీ తెలిసిపోతుంది. ఇదే పద్ధతిని చీఫ్ ఎలెక్షన్ కమిషనర్, దేశమంతటా సూచించదలచుకున్నారా? లేక విద్యావంతులు మాత్రం తమబ్యాలెట్ పేపర్లపై రహస్యంగా గుర్తుపెట్టేటట్లు, నిరక్షరాస్యులు ఎన్నికోద్యోగుల ముందు గుర్తుపెట్టేటట్లు సూచించదలచుకున్నారా? అలాచేస్తే ఓటర్ల మధ్యఅవాంఛనీయమైన వ్యత్యాసంచూపటం జరుగుతుంది. ఇది ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధం. మార్కింగ్ పద్ధతి పనికిరాదని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆంధ్రలోని ప్రజాస్వామ్యవాదులందరూ విమర్శించారు. ఆంధ్రరాష్ట్ర పంచాయితీ సంఘం సైతం మార్కింగ్ పద్ధతిని వ్యతిరేకించింది. కాని ఆంధ్ర ప్రభుత్వం ప్రజల విమర్శనలను లెక్కచేయలేదు. మొండిగా మార్కింగ్ పద్ధతినే మైనరు పంచాయితీలలో అమలు జరిపింది

మైనరు పంచాయితీ ఎన్నికలలో, ప్రజావాంఛకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రభుత్వం అమలు జరిపిన, మార్కింగ్ పద్ధతిని, దేశం అంతటా జరిగే సాధారణ ఎన్నికలలో అమలు జరపవచ్చునని, చీఫ్ ఎలెక్షన్ కమిషనరు, సూచించినట్లయితే, అది చాలా శోచనీయం.

ఈ సూచనను ప్రజాస్వామ్యవాదులెవ్వరూ అంగీకరించజాలరు. ప్రజానీకం కూడా రహస్య ఓటింగు పద్ధతిలోనే ఎన్నికలు జరపాలని వాంఛిస్తున్నారు. కావున యీ ప్రజాస్వామ్య వ్యతిరేక సూచనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరిస్తుందనే ఆశిస్తున్నాం.

వోల్గానదిపైకుబిషెవ్ 'సముద్ర' నిర్మాణం పరిసమాప్తి

మాస్కో, జూలై 2

సోవియటులో వోల్గానదిపై కుబిషెవ్ నగరంవద్ద బ్రహ్మాండమైన రిజర్వాయరు నిర్మాణం పూర్తి అయిందని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది. ఈ రిజర్వాయరుని 'కుబిషెవ్ సముద్రం' అని అంటారు.

సోవియట్‌లోని బలవిద్యుదుత్పత్తి కేంద్రాలన్నింటిలోకీ పెద్దకేంద్రాన్ని ఇక్కడ నిర్మిస్తున్నారు. ఆ నిర్మాణంలో భాగమే ఈ రిజర్వాయరు.

'కుబిషెవ్ సముద్రం' ముందు ముందు 4,900 చదరపుమైళ్ళ వరకు విస్తరిస్తుందని 'టాస్' తెలిపింది.

రాబోయే వేసవికాలానికల్లా ఈ 'సముద్రం' వోల్గానదిపై 310 మైళ్ళ వరకూ, దాని ఉపనది అయిన కామానదిపై 62 మైళ్ళ వరకూ విస్తరిస్తుందనీ, అనుసరుటున 131 అడుగులలో తుంటుందనీ కుబిషెవ్ విద్యుదుత్పత్తి కేంద్ర నిర్మాణ ప్రధాన ఇంజనీరు వి. యస్. గుసెవ్ తెలిపారు.

ఈ 'కుబిషెవ్ సముద్రం' సోవియట్ దేశంలోని నాలా రవాణాలో ప్రముఖపాత్ర వహించగలదనీ, మత్స్య పరిశ్రమలలో కూడా ప్రాముఖ్యత వహించగలదనీ ఆయన తెలిపారు.

మాస్కోలో నరోదమ్ రాకుమారుడు

మాస్కో, జూలై 3

కాంబోడియా రాకుమారుడూ, ప్రభుత్వ పత్రనాయకుడూ అయిన నరోదమ్ సిహనౌక్ నిన్న మాస్కో చేరుకున్నారు.

వచ్చిన కొద్దిసేపటికే ఆయన సోవియట్ అధ్యక్షులయిన మార్షల్ బ్రోషిలోవ్‌ని దర్శించారని 'టాస్' వార్తా సంస్థ తెలిపింది.

శ్రీశైలదేవాలయ పునరుద్ధరణ సంఘం పదిలక్షలతో దేవాలయం మరమ్మతులు చేయాలని సూచించింది.

వ్యక్తిపూజ పెరిగినందుకు దోషం సోవియట్ విధానానిది కాదు

కొన్ని విమర్శలకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ తీర్మానంలో జవాబు

స్టాలిన్‌పై చర్య ఎలా అసాధ్యమయిందో వివరణ

మాస్కో, జూలై 3

స్టాలిన్ చాలతీవ్రమైన పొరపాట్లు చేసినప్పటికీ సోవియట్ సామాజిక వ్యవస్థలో అభి ఎటువంటి మార్పులూ తేలేదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ తన తీర్మానంలో తెలుపుతూంది. (ఈ తీర్మానంలోని అంశాలను అందినంతవరకు మొన్ననే ప్రచురించాము—సం.)

"అసలు సోవియట్ పరిపాలనా స్వభావంలోనే" స్టాలిన్ వ్యక్తిపూజకు మూలకారణం గర్భితమై వుంది అని అనుకోవడం "చాల పెద్ద పొరపాటు" అవుతుంది అని ఆరుపేజీల మాటలతో నూడిన యీ తీర్మానం హెచ్చరించింది.

టోగ్లియాటీ విమర్శ

ఈసమస్య విషయమై ఇటలీపార్టీ ప్రధాన కార్యదర్శి పామిరో టోగ్లియాటీ చేసిన విమర్శనను పేర్కొని, స్టాలిన్ వ్యక్తిపూజను గురించి ఆయన చేసిన వ్యాఖ్యానంలో కొన్ని తప్పులు ఉన్నవన్నది.

"కొన్ని పురుజీవన కార్యక్రమాలను చేపట్టడంలో సోవియట్ సమాజం విఫలమయింది అని టోగ్లియాటీ లేవనీసిన సమస్యతో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఏకీభవించజాలద"ని తెలిపింది.

అయితే, పత్రికలలో ప్రచారమైన టోగ్లియాటీ వ్యాఖ్యల్లో "చాల ముఖ్యమయిన, సరియయిన నిర్ణయాలున్నాయ"ని అంగీకరించింది.

బాధాకరమైనప్పటికీ

తీర్మానంలో ఇంకా ఈ విషయం ఉన్నది:

ఎంత బాధాకరంగా ఉన్నప్పటికీ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ వాస్తవవిషయాన్ని పూర్తిగా వెల్లడిచేసింది.

స్టాలిన్ వ్యక్తిపూజను వ్యతిరేకంగా తాను తీసుకున్న చర్య ఒకవేళ తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులను కలిగించినప్పటికీ, ప్రధాన మయిన ప్రయోజనాల దృష్ట్యానూ, కార్మికవర్గపు అంతిమ లక్ష్యాల దృష్ట్యానూ, ముందుముందు ఈచర్య సత్ఫలితాలు అపారంగా ఉండగలదనే సోవియట్ పార్టీ దృఢాభిప్రాయం.

వ్యక్తిపూజ లాంటిది మనపార్టీలోగాని మనదేశంలోగాని మరెన్నటికీ తలెత్తకుండా దీనిమూలంగా ఖచ్చితమైన రక్షణ లేర్పడుతున్నాయి.

సామ్రాజ్యవాదులకు గుండెదడ

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఇరవదవ మహాసభ నిర్ణయాలూ, సోవియట్ ప్రభుత్వ దేశీయ, వైదేశిక విధానాలూ అమెరికాలాంటి దేశాల్లోని సామ్రాజ్యవాద వర్గాలలో నానా కంగారు కలిగిస్తున్నాయి.

సోవియట్ దేశంలో వ్యక్తిపూజపై దాడి తలపెట్టినందుకు అందరికన్నా పెద్దగా అమెరికన్ సామ్రాజ్యవాదులే గోలప్రారంభించడం కాకతాళీయంగా జరిగిన సంగతేమీ కాదు.

సోషలిజంపై ఈ సామ్రాజ్యవాదులు సాగించే దాడిలో ఈ వ్యక్తిపూజవారికి బాగా ఉపయోగపడేది. ఇప్పుడు దీనిని నిర్మూలించడం ఫలితంగా వీరిస్థితి దెబ్బతింటూంది.

"పశ్చిమ రాజ్యాల్లోని బూర్జువా పత్రికలు ఇటీవల పెద్ద ఎత్తున సోవియట్ వ్యతిరేకదుష్ప్రచారం ప్రారంభించాయి. స్టాలిన్ వ్యక్తిపూజ విషయంలో సోవియట్ పార్టీ బయటపెట్టి, ఖండించిన కొన్ని విషయాలను ఈ పత్రికలు తమ ప్రచారానికి ఉపయోగించుకో జూస్తున్నాయి.

స్టాలిన్ చనిపోయిన నాటినుండి వ్యక్తిపూజ దుష్ఫలితాలను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, సోవియట్ ప్రభుత్వమూ అసాధారణమైన పట్టుదలతోనూ, దీక్షతోనూ నిర్మూలిస్తున్నాయనే విషయాన్నీ ఈ స్థిర శాంతి సాధనకూ కమ్యూనిజం నిర్మాణానికీ, అశేష మానవ సామాన్యం శ్రేయస్సుకూ తాత్కర్తవ్యాలను స్వీకరించి వాటిని జయప్రదంగా కొనసాగిస్తున్నామనే సత్యాన్నీ, కప్పిపుచ్చేందుకూ, వక్రంగా చిత్రించేందుకూ వారు ప్రయత్నిస్తున్నారు.

చరిత్ర పాఠం

మహత్తరమైన మార్క్స్—లెనిన్ సిద్ధాంతాలపట్ల అపనమ్మకాలు కలిగించడానికీ, సోవియట్ కార్మికవర్గం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడానికీ, అంతర్జాతీయ కమ్యూనిస్టు కార్మికోద్యమాలను గందరగోళం చేయడానికీ, బూర్జువా సిద్ధాంత కర్తలు ఈ దుష్ప్రచారద్వారా మరొక విఫలయత్నం సాగిస్తున్నారు.

చరిత్ర ఒక పాఠాన్ని నేర్పుతూంది. అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతకు శత్రువులయినవారు గతంలో అనేకసార్లు, పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని భ్రమపడి, కమ్యూనిస్టుల, కార్మికవర్గపార్టీల, ఐకమత్యాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నించారు. అంతర్జాతీయ కార్మికోద్యమాలలో చీలికలు జేయాలనీ, సోషలిస్టు శక్తులను బలహీనపరచాలనీ చూచారు.

మిత్రుల పొరపాటు

విదేశాల్లోని మన మిత్రులు కొందరు ఈ వ్యక్తిపూజ సమస్యను, దాని ఫలితాలనూ పూర్తిగా అర్థం చేసుకోలేదన్న విషయాన్ని, ఈవ్యక్తిపూజకు సంబంధించిన కొన్ని సూత్రీకరణలను కొన్ని సందర్భాల్లో తప్పుగా వ్యాఖ్యానించారన్నవిషయాన్నీ, గమనించకి పోవడం పొరపాటవుతుంది.

ప్రజాసామాన్యమూ, పార్టీలూ, వ్యక్తులూ చరిత్రలో నిర్వహించేపాత్రలను గురించి మార్క్సిజం—లెనినిజం నిర్వచిస్తున్న సుప్రసిద్ధ సూత్రాలను అనుసరించీ, అతని శక్తి సామర్థ్యాలు ఎంతగొప్పవయినా ఒకరాజకీయ నాయకుని పూజను ప్రారంభించడం పూర్తిగా నిషిద్ధమనే విషయాన్ని ఆధారంగా తీసుకొనీ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ వ్యక్తి పూజపై దాడిని తలపెట్టింది.

ఈ వ్యక్తిపూజ దుష్ఫలితాలను గురించీ, స్టాలిన్ జీవితం చివరిభాగంలో జరిగిన తీవ్రమయిన పొరపాట్లను గురించీ ధైర్యంగా, నిర్మొహమాటంగా వెల్లడిచేయడం అవసరమని సోవియట్ పార్టీ కేంద్రకమిటీ గుర్తించింది.

ధైర్యంగా, నిర్దాక్షిణ్యంగా సాగించిన ఈ ఆత్మవిమర్శ మన ఐక్యమత్యం యొక్క బలానికి మరొక విస్పష్ట నిదర్శనం.

పెట్టుబడిదారీ దేశాల్లోని ప్రభుత్వ పార్టీలు ఇటువంటి నరలీను కలలో కూడా తలపెట్టజాలవు. వాంఛనీయం కాని ఇటువంటి వాస్తవ విషయాలను ప్రజల కందించకుండా దాచిపెట్టాలనే అవి ప్రయత్నిస్తాయి అనీ ఈతీర్మానం తెలుపుతూ ఉంది.

రష్యాలో సోషలిస్టు విప్లవం మొదలుకొని జరిగిన చరిత్రనుఈతీర్మానం సమీక్ష చేసింది:

యుగ యుగాలుగా ఉన్న దృష్టితిని తొలగించుకొని నూతన సామ్యవాద సూత్రాలపై పునర్నిర్మాణం పొందవలసిన కర్తవ్యం మనదేశాన్ని ఎదుర్కొంది. అలాకూడా చరిత్ర రీత్యా అతి స్వల్ప వ్యవధిలోనూ, బయటినుండిఏలాంటిఆర్థిక సహాయమూ లేకుండానూ జరుగవలసి వచ్చింది.

అప్పటి అతి కిష్టమైన అంతర్జాతీయ, జాతీయపరిస్థితిలో కఠినమయిన క్రమశిక్షణ, విధివిధానం ఎంతగని అవసరమైనదో, నాయకత్వాన్ని పూర్తిగా కేంద్రీకృతం చేయడమూ, అత్యవసరమయాయి. దీని ఫలితంగా కొన్ని ప్రజాస్వామిక పద్ధతులు తప్పకుండా దెబ్బతిన్నాయి.

స్టాలిన్ మంచిచెడ్డలు

స్టాలిన్ గురించి తీర్మానంలో ఇలా వుంది:

స్టాలిన్ నిర్మాణదక్షుడు. మితవాద ట్రాట్స్కీ ముఠానూ, దేశాన్ని చుట్టుముట్టిన పెట్టుబడిదారుల కుట్రలనూ ఎదుర్కొని జయప్రదంగా పోరాటం సాగించాడు.

బోల్షివిక్ అగ్రనాయకుడు లెనిన్ చేసిన విమర్శలను అంగీకరిస్తానని ఆయన వాగ్దానం చేశాడు. అలా వాగ్దానం చేసినమీదటే ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని కొనసాగించేందుకు పార్టీ ఒప్పుకుంది.

ఐతే పోను పోను, సోవియట్ సాధించిన ఘనవిజయాలన్నిటినీకూడా, ఒక తప్పుధోరణితో, ఆయనపేరుకి ముడిపెట్టడం ప్రారంభించాయి. ఆ విజయాలను సాధించినది సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, సోవియట్ దేశమూ అయితే ఈ విధంగా తనపై కురియవారంభించిన పొగడ్తలు స్టాలిన్‌కి బాగా వంటబట్టాయి.

ఈ వాతావరణంలో స్టాలిన్ వ్యక్తిపూజ క్రమ క్రమంగా రూపొందవారంభించింది.

ఆ తరువాత, స్టాలిన్ తన శక్తి సామర్థ్యాలను అతిగా అంచనా వేసుకొన సాగాడు. తాను తప్పుచేయడం కల్ల అని నమ్ముకోవారంభించాడు. నిజానికి స్టాలిన్ విమర్శనలకే అతీతుడై పోయాడు.

ఏళ్ళతరబడి పార్టీ కేంద్రకమిటీ సర్వసభ్య సమావేశాలుగాని, పార్టీ మహాసభలుగాని జరక్కుండాపోయింది. అయితే, ఈ వ్యక్తిపూజ దుష్ఫలితాలను నిరోధించేందుకు ప్రయత్నిస్తే జరగలేదని చెప్పడానికి వీల్లేదు.

రెండవ ప్రపంచయుద్ధం రోజుల్లో స్టాలిన్ నిరంకుశత్వాన్ని బాగా పరిమితం చేయడం జరిగింది. అనేక సందర్భాలలో పార్టీ కేంద్రకమిటీ సభ్యులూ, సేనాధిపతులూ స్వతంత్రంగా నిర్ణయాలు చేయడం జరిగింది.

అప్పట్లో స్టాలిన్‌పై చర్య తీసుకుంటే—

అయితే విజయానంతరం స్టాలిన్ వ్యక్తిపూజ తిరిగి తీవ్ర రూపంలో ప్రకోపించింది.

సోవియట్ దేశరక్షణ స్టాలిన్‌లో మూర్తీభవించిందా అన్నట్లు ప్రజలు భావించ వారంభించారు సోవియట్ రక్షణబాధ్యతను ఎల్లప్పుడూ స్టాలినే నిర్వహించాడనీ, సోషలిజం కోసం ఆయన ఎల్లప్పుడూ పోరాడాడనీ సోవియట్‌లో భావించారు.

ఆ పరిస్థితుల్లో ఆయనపై ఏలాంటి చర్యా తీసుకున్నా ప్రజలు అర్థం చేసుకోలేకపోయేవారు.

అందువల్ల స్టాలిన్ చేసిన అక్రమ చర్యలు అనేకం ఉన్నప్పటికీ, ఆయనను బాహాటంగా వ్యతిరేకించి, పదవీభ్రష్టుణ్ణిచేయడం సోవియట్ నాయకులకు అసాధ్యమయింది. స్టాలిన్‌కి వ్యతిరేకంగా తీసుకున్న చర్యను ఆనాడు ప్రజలు అసార్థం చేసుకొనే వారు.

అందువల్ల ఇది ధైర్యంచాలకపోవడం అనే సమస్య కానేకాదు. స్టాలిన్‌పై ధ్వజమెత్తిన వారికెవ్వరికీ ప్రజల సహకారం లభించివుండేదేకాదన్న విషయం సుస్పష్టం. పైపెచ్చు, అటువంటి చర్యలను సోషలిజంనిర్మాణంపై దెబ్బతీయడంగానూ, పార్టీ ఐకమత్యాన్ని భంగపరచడంగానూ పరిగణించి ఉండేవారు. పెట్టుబడిదారీ ముట్టడి సాగుతూన్న రోజుల్లో అది ఆత్యంత ప్రమాదకరమని కూడా పరిగణించేవారు.

అనేక విషయాల్లో, ముఖ్యంగా సోషలిస్టు న్యాయసూత్రాలను భంగపరచిన ఘటనలు స్టాలిన్ మరణానంతరమే బయటపడ్డాయి. అందులోనూ బెరియా ముఠా కుట్రలను బయటపెట్టినతరువాతా, దేశభద్రత శాఖలపై ఖచ్చితమైన ఆరుపులు అమలుజరిపిన తరువాతనే యివి బయటపడ్డాయి.

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల్లో గందరగోళం పెరిగిపోయిందనీ, ఆ పార్టీల్లో ప్రతిష్టంభన ఏర్పడిపోయిందనీ బూర్జువా పత్రికలు సాగిస్తున్న ప్రచారాన్ని ఈతీర్మానం అవహేళన చేసింది.

"మన శత్రువుల ఊహాలెప్పుడూ గాలిమాటలు కావడం మనమెరుగుదుము. ఈసారికూడా అంతే" అని అన్నది.

అణ్వస్త్ర పాటవ పరీక్షల ఆపివేతకు ఒప్పందం

అమెరికా, సోవియట్, బ్రిటన్‌లు చేసుకోవాలని ప్రపంచ శాంతిసమితి విజ్ఞాపన

పారిస్, జూలై 3

అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఆపడానికి ఎట్టి విలంబన లేకుండా ఒక ఒప్పందం చేసుకోవలసిందిగా అమెరికా, బ్రిటన్, సోవియట్‌లను కోరుతూ ప్రపంచ శాంతిసమితి కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

ప్రపంచ శాంతిసమితి కార్యవర్గం జూన్ 23-25 తేదీలలో పారిస్‌లో సమావేశమైంది. నిరాయుధీకరణపైన, శాంతిశక్తుల కార్యకలాపాలపైన ప్రొఫెసర్ జోలియో క్యూరీ నివేదిక ఇచ్చారు. దానిపై చర్చించి కార్యవర్గం క్రింది తీర్మానాన్ని ఆమోదించింది:

"ఇప్పుడేర్పడిన నూతన పరిస్థితులలో నూతనమైన కృషి జరగాలని, శాంతిసాధన కార్యాచరణ మార్గాలలో దృఢత్వంలో కూడా తీవ్రమైన మార్పు రావాలని, ప్రపంచ శాంతిసమితి భావిస్తోంది.

తనకు సంబంధించినంత వరకూ ఈ విధమైన కృషిని, మార్పును సాగించడానికి శాంతిసమితి కృతనిశ్చయమై వుంది.

ప్రజలు కోరినట్లుగా, అంతర్జాతీయ ఉద్రిక్తత కొంత తగ్గు ముఖం పట్టింది. దీనిఫలితంగా వివిధప్రభుత్వాల మధ్య సంబంధాలు బాగుపడ్డాయి. ప్రజలు దీనివల్ల కలిగే మేలును గమనిస్తున్నారు. ఉద్రిక్తత తగ్గడం వల్ల, దేశాల జీవితాలలో నూతన పరిస్థితులను కల్పించింది. పరస్పర సహనభావ ప్రదర్శనకు ఇది దారి తీసింది. ప్రజలకు మరింత స్వేచ్ఛను ప్రసాదిస్తోంది. అనేక దేశాలలో నెలకొన్న తటస్థ, స్వతంత్ర విధానాలను ఇది బలపరుస్తోంది.

అయితే, ఆయుధాల పోటీ, అణ్వస్త్ర పాటవ పరీక్షలు, మరింత భయంకరమైన ఆయుధాల కోసం ప్రయత్నం ఎప్పటివలెనే కొనసాగుతోంది. ఇందువల్ల ప్రజలు తమ సంక్షేమానికి అవసరమైన అపారమైన వనరులను కోల్పోతున్నారు. సంఘర్షణ, సర్వనాశన ప్రమాదాలు పూర్తిగా నశించలేదు.

అందుచేత వివిధదేశాలమధ్య సహకారాన్ని, తీవ్రమైన అంతర్జాతీయ సమస్యల పరిష్కారాన్ని, ఆటంకపరుస్తున్న పరస్పర అనుమానాల వాతావరణాన్ని నిర్మూలించడానికి శాంతిశక్తులు ముందటికన్నా మరింత పట్టుదలతో పాటుపడవలసి వుంది. ఈ వాతావరణాన్ని తొలగించడానికి అమెరికన్ సోవియట్ ప్రజల సహకారం అవసరం. కూటములలో ఇరుక్కున్న దేశాలప్రజలు, కూటములతో సంబంధంలేదని ప్రకటించుకున్న ఇండియా, యుగోస్లావియాల లాంటి దేశాల ప్రజలుకూడా సహకరించినపుడే ఈ కార్యక్రమం ముందుకు సాగుతుంది.

ఈ పరిస్థితులలో ప్రపంచ శాంతి సమితి, శాంతికోసం పనిచేసే అన్ని సంస్థలతో, నిరంతరం సంబంధాలు ఏర్పరుచుకుంటుంది. ఒండొరుల ప్రత్యేకతలను గుర్తిస్తూనే, ప్రపంచ శాంతిసమితి ఇట్టి సంస్థలతో చర్చలు జరుపుతుంది. వారితో ఉమ్మడి కార్యాచరణకు పనుకట్టుతుంది.

ప్రభుత్వంతో, రాజకీయపార్టీలతో సంబంధం లేకుండా, కేవలం శాంతి శాంతిరక్షణకోసమే ఈ కార్యక్రమాన్ని సాగించాలని ప్రపంచశాంతి సమితి అభిప్రాయపడుతోంది.

తనకు సంబంధించినంతవరకు యీ ఉమ్మడి కార్యాచరణకు అవసరమైన మార్పులన్నింటినీ శాంతిసమితి చేసుకుంటుంది. ఇతర గ్రూపులు, సంస్థలు కూడా శాంతికోసం తమ కార్యకలాపాలను సమన్వయం చేసుకుంటాయని ఆశిస్తోంది.

శాంతికోసం పనిచేసే అన్ని సంస్థల మధ్య విశ్వాస పాత్రమైన సంబంధాలను స్థాపించేందుకు గాను, అట్టి సంస్థలతో చర్చలు జరపడానికి, అంతర్జాతీయ సమస్యలకు సంబంధించిన విషయాలపై ఒప్పందాలకు రావడానికి ప్రపంచశాంతిసమితి సంసిద్ధంగా వుంది.

నిరాయుధీకరణకై ప్రజల్లో వ్యక్తమవుతున్న వాంఛను దృష్టిలోకి తీసుకొని, శాంతిశక్తులంతా, విస్తృతమైన ప్రచారాన్ని ప్రారంభించి, ప్రభుత్వాలు, ఐక్యరాజ్యసమితి, ప్రజలందరూ ఎదురుచూచే ఒప్పందాలను సాధించడానికి దోహదం చేయాలని ప్రపంచశాంతిసమితి విజ్ఞప్తి చేస్తున్నది."

భూసంస్కరణల సంఘ నివేదిక

కర్నూలు, జూలై 4

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు శాసనసభపార్టీ కార్యవర్గం జూలై రెండవ వారంలో సమావేశమయినపుడు భూసంస్కరణలపై లక్కరాజు సుబ్బారావుకమిటీ నివేదికను చర్చిస్తుందని తెలుస్తున్నది

ఆగస్టు 8న ప్రారంభమయ్యే శాసనసభ సమావేశంలో చర్చకువచ్చే విషయాలను గురించి కూడా కార్యవర్గం చర్చించవచ్చు.

సింహళ దేశ రక్షణ బాధ్యత

తామే వహించగలమని శ్రీ బండార నాయకే ప్రకటన

లండన్, జూలై 2

"సింహళంలోని సైనిక స్థావరాలను బ్రిటన్ ఖాళీచేసిన మీదట, ఆ స్థావరాలను తామే నిర్వహించుకోగలమని" సింహళ ప్రధాని బండారనాయకే, ఇచ్చట ఒక సింహళ విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "సింహళదేశంపై విదేశీయులు ఎవరూ దాడి చేస్తారని నేను అనుకోను. మరొక ప్రపంచయుద్ధమే వస్తే, ట్రింకోమలీ, కటునాయకే స్థావరాలు మమ్మల్నులను ఎలాగూ రక్షించలేవు. ప్రపంచం అంతటితోపాటు సింహళీయులూ నాశనమౌతుంది. కనుక బ్రిటిష్ వారు ఇక్కడ ఉండనక్కరలేదు.

"ఈ స్థావరాలు మా చేతికి వచ్చిన తర్వాతే మాదేశరక్షణను మేము పెంపు చేసుకుంటాము. నిజానికి అణుయుద్ధ ప్రమాదం ఏర్పడ్డ నేటి ప్రపంచంలో ఏ దేశానికీ రక్షణలేదు "అనిఅన్నారు.

బండారు నాయకే ప్రసంగం వింటున్న సింహళ విద్యార్థులు పదే పదే హర్షధ్వానాలు చేశారు.

బి. బి. సి. వారు ఏర్పాటు చేసిన టెలివిజను ప్రసంగంలో నేను మాట్లాడుతూ శ్రీ బండారనాయకే ఇలా అన్నారు:

"నిజానికి బ్రిటనుకు సింహళదేశం సైనిక స్థావరాలు ఇస్తూ ఎన్నడూ ఒప్పందం చేసుకోలేదు. బ్రిటన్ వాటిని వాడుకుంటూఉన్నది. అంతే. ఇకముందు కూడా బ్రిటన్‌కు ఏవైనా సౌకర్యాలు కావాలంటే ఆ విషయం ఆలోచించవచ్చు.

"బ్రిటిష్ రాణిపట్ల నాకు అగౌరవం లేదు. కాని ఆరువేల మైళ్ళ దూరం నుండి బ్రిటిష్‌వాణి సింహళాన్ని ఎలా పరిపాలించగలదు. కనుక సింహళం రిపబ్లికు రాజ్యాంగాన్ని రూపొందించుకోవలెనని వాంఛిస్తున్నది."

రక్షణ సమస్యలపై లండన్ చర్చలు

నెహ్రూ, బండారు నాయకేలు పాల్గొనలేదు

లండన్, జూలై 3

ఏడుదేశాల కామన్వెల్తు ప్రధాన మంత్రులు నేడు రక్షణ సమస్యలను గురించి, ముఖ్యంగా సైనిక కూటాలకు సంబంధించిన సమస్యలనుగురించి యిష్టాగోష్టి సంప్రతింపులు జరుపుకొన్నారు. ఈ సంప్రతింపులలో భారత సింహళ ప్రధాన మంత్రులు మాత్రం పాల్గొనలేదు. ఈ రెండు దేశాలు సైనిక కూటాలలో చేరనిరాకరించాయన్న సంగతి పాఠకులకు విదితమే.

పంచశీల సూత్రాలకు సింహళ ప్రధాని ఆమోదం

సింహళంలోని భారతీయుల సమస్యపై అంగీకారం కుదరగలదని ఆశాభావం

లండన్, జూలై 2

భారత విదేశాంగనీతికి ప్రాతిపదికయయిన పంచశీల సూత్రాలను సింహళ ప్రభుత్వం బలపరుస్తున్నదని సింహళ ప్రధాని బండారనాయకే నేడొక పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

శ్రీ బండారనాయకే వివిధ ప్రపంచ సమస్యలపైన ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"పంచశీల సూత్రాలను నేను బలపరుస్తున్నాను. భారత ప్రధాని నెహ్రూతో నేను సింహళంలోని భారతీయుల విషయమూ, గోవా సమస్యా చర్చించాను. ఈ రెండు విషయాల్లోను భారతదేశానికి గల న్యాయమైన హక్కులను నేను బలపరుస్తున్నాను. సింహళ భారతీయులసమస్య త్వరలో పరిష్కారం కాగలదు."

"పైనా ప్రభుత్వానికి ఐ. రా. స. లో స్థానం ఇవ్వాలి. రెండవ ఆసియా—ఆఫ్రికా దేశాల మహాసభను త్వరలో జరపాలని నా సూచన. అయితే అది ఇప్పుడే జరపడంకంటే మధ్యప్రాచ్యంలో పరిస్థితి కొంత కుదటపడినమీదట జరపటం మంచిది.

"హిందూ మహాసముద్ర ప్రాంతానికి చెందిన దేశాలు, పాకిస్తాన్, ఇండియా, సింహళం, బర్మా, మలయా, ఇండోనేషియాలు ఒక ప్రాంతీయ ఒడంబడికను చేసుకోవటం మంచిది. ఇది సైనిక ఒడంబడిక కాకూడదు రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల పెంపుదలకు ఇట్టి ఒడంబడిక అవసరం. నేనీవిషయం భారత—పాకిస్తాన్ ప్రధానులతో చర్చించలేదు. కాని వారు సహకరిస్తారని నా విశ్వాసం.

"అయితే కామన్వెల్తు ఈ నూతన బాధ్యతను నిర్వర్తించగలదో, లేదో అని నేను మాడాలి. ఈ బాధ్యతను నిర్వర్తించలేని పక్షంలో కామన్వెల్తు విచ్ఛిన్నం కాకతప్పదు. బ్రిటిషు జాతీయుల దేశాలైన బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, దక్షిణ కెనడా దేశాలు మాత్రమే కామన్వెల్తులో మిగిలిపోతాయి" అని శ్రీ బండార నాయకే అన్నారు.

ఈ ప్రతిపాదనకు అంగీకరించవచ్చు. బహుశా ఇట్టి ఒడంబడికద్వారా కాశ్మీర్ సమస్యా పరిష్కారం సులభతరం కావచ్చు" అని బండారనాయకే అన్నారు.

బ్రిటిష్ కామన్వెల

బజారుధరలు

విజయవాడ, జూలై 4

(తుత్యాన్నం నం. 1 వరకు)

బంగారం ధరలు

మేలిమి పాలు	102	8 0
మోసా	101	8 0
సవరను 68 0 0 జ్జా	67	0 0
బెండి 100 తులములు	173	0 0
1 తులము	1	12 6

ధాన్యం ధరలు

24 నెంబరు	24	12 0
వంకసన్నాలు	23	8 0
12 నెంబరు	22	12 0
అక్కుర్థు	22	12 0
పసుపు	22	8 0
కొణాయణి	22	8 0

బియ్యం ధరలు

24 నెంబరు	59	0 0
వంకసన్నాలు	54	0 0
12 నెంబరు	51	8 0
అక్కుర్థు	51	8 0
పసుపు	51	0 0
కొణాయణి	51	0 0

అపరాలధరలు

మినుములు 240 పౌ॥	57	8 0
కందులు	36	0 0
నల్లపెసలు (మాగాణి) 41/-	43	0 0
పచ్చపెసలు 280 పౌ॥	41	8 0
పచ్చపెసలు (మెట్టవి) 38/-	40	0 0
సెనగలు (శేశవాలి)	38	0 0
సెనగలు (పంజాబు)	34	8 0
ధనియాలు 90 పౌనులు	32	0 0
ఉలవలు 31/-	34	0 0
ఆముదాలు	40	0 0
పంచదార (ఉయ్యూరు)	91	6 0
బెల్లం మణుగు 4-8-0	5	8 0
మిర్చి 16/-	25	0 0
నీరుల్లి ,,	1	8 0
వెల్లుల్లి ,,	7	4 0
చింతపండు (మణుగు) 5/-8	6	12 0
నువ్వుల నూనె (మణుగు)	23	0 0
కొబ్బరినూనె డబ్బా	25	4 0
బేరు సెనగపప్పు 177 56 12 0	59	0 0
,, నూనె మణుగు	16	0 0
,, కేక్ 160 పౌ॥	15	10 0
,, కుడ్డిపిండి 160 పౌ॥	17	8 0
కొబ్బరికాయలు 1000	120	121 0 0
పసుపు పుట్టి	170	0 0
పంచులు 100	98	0 0
పొర్వడ్లు	93	0 0

రేడియో

జూలై 6 శుక్రవారము

హైదరాబాద్

ఉ7-15 ఎమ్. లక్ష్మణాచారి - శ్రీ సరస్వతీ-ఆరభి (రూపకం) దీక్షితర్; 8-30 ఎస్. బి. కేశపాండే: ఖయాల్; 8-45 గీత్, భజన్; 12-30 శాస్త్రీయ సంగీత్; 1.0 మహిళా సమాజం: 1-45 నాదస్వరం; 3-45 పాఠశాలల కార్యక్రమము, (తెలుగు); 5-30 గీత్, భజన్; 6-30 గ్రామసీమ, ఎ. మీనాక్షిదేవి : గీతావళి - పేరుశనగ పంట; నేల దాని సారముచేయు విధము - ప్రసంగము; 7-15 గ్రామసీమ - ఎ. మీనాక్షిదేవి : గీతావళి, వ్యవసాయ విషయములపై మీ ఉత్తరాలకు జవాబులు; 9-30 లలితసంగీతం (సుద్రాసునుండి కిలే); 9-50 ఎస్. బి. కేశ్‌పాండే : ఖయాల్; 10-30 సమాప్తి.

మద్రాసు బి.

ఉ7-30 నాదస్వరం(తిరుచ్చునుండి రికార్డు), 12-0 కార్మికులకు; 12-30ఎస్. భువనేశ్వరి; 1-0 గీతమాలిక; 1-40 గానసుంజరి; 2-0 గీతమంజరి; 2-10 ఎం. ఎ. మజీద్; 6-15 గ్రామస్థులకు; 7-15 గ్రామస్థులకు: రంగులరాట్నం; 7-30 వి. దొరైస్వామి అయ్యంగార్: వీణ; 9-30 సుగమ సంగీత్; 10-30 సమాప్తి.

విజయవాడ

ఉ7-15 గానసుధ; 7-30 మద్రాసు వలె; 1-0 గీతమంజరి; 1-30 ఫిల్మ్ గీతాలు; 5-30 పాన్నయాపిళ్ళై కృతులు : నిలయవిద్వాంసులు; 6-15 గ్రామస్థులకు: కాళ్యసీతకు ధర్మములు దెప్పుట - రంగనాథ రామాయణమునుండి కావ్యపఠనము, స్త్రీలకు- నీలాటిరేవు, ముచ్చటలు, వీణ, ప్రగతి పటము : రూపకము; 7-15 గ్రామస్థులకు- రంగులరాట్నం; 7-30 మదరాసు వలె; 9-15 ఆత్మకథ:రూపకం; 9-30 మద్రాసు వలె; 9-50 వాద్య సంగీతము; 10-0 సమాప్తి.

సంపాదక లేఖలు

వస్త్రవిధానం: చేనేత పరిశ్రమ

మహాశయా !

ఈ మధ్య భారత ప్రభుత్వ వస్త్ర విధానంలో చాలా మార్పులు వచ్చినాయి. ఈ మార్పులన్నీ సమీక్షించుకోగా చేనేత పరిశ్రమను రంగంనుంచి పూర్తిగా తొలగించి వేయడానికి అంకురార్పణ జరిగినట్లు స్పష్టం కాగలదు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికగడువు పెరిగే జనాభాను దృష్టిలోవుంచుకొని తలకు 18 గజాల వంతున లెక్కించగా యిప్పటికంటె 170 కోట్ల గజాల గుడ్డ కావాలనీ, యిందుకై ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల్లో చేనేతరంగంలో పవర్ మగ్గాలు 35000 ప్రవేశపెట్టి 20 కోట్ల గజాలు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం చెప్పింది. కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు యింత మాత్రానికే 35000 పవర్ మగ్గాలు అవసరంలేదు. అసలు ప్రణాళికలో చేనేత, మరమగ్గాలు క్రింద 1955-56 లో 160 కోట్ల గజాలు ఉత్పత్తి అయినట్లు, దానిని ప్రణాళిక ఆఖరుకు 320 కోట్లు చేయనుద్దేశించినట్లు చెప్పబడివుంది. ఈ విధంగా చేనేత, మరమగ్గాలు కలిపి గుణించుటవల్ల సమస్య అయోమయం అవుతున్నది. ఈనాడు సరైన సౌకర్యాలు కలిగిస్తే దేశంలోగల 28లక్షలచేనేమగ్గాల్లో లేరుగు క్రింద 3 లక్షలను తీసివేసి 25 లక్షలకు మగ్గానికి సగటునరోజుకు 5 గజాల వంతున లెక్కిస్తే దినానికి 125 లక్షల గజాలు ఉత్పత్తి కాగలదు. 360 రోజుల్లో 60 నెలవులు తీసివేసి 300 రోజులకు 375 కోట్ల గజాలు ఒక్క చేనేత పరిశ్రమయే ఏకాకిగా ఉత్పత్తి చేయగలదు. ఇందులో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

అంతేగాక, ఈనెల 12వ తేదీన భారత ప్రభుత్వం "చేనేత వస్త్రాల ఉత్పత్తి కంట్రోలు ఆర్డరు (1956)" అనే వుత్తర్వును "అత్యావసర వస్తువుల కంట్రోలు చట్టము (1955)"ల క్రింద జారీ చేసింది. దీని ప్రకారం రిజిస్టరింగుఆఫీసుచేతరిజిస్టరు చేయబడి సర్టిఫికెట్ వుంటేనేతప్ప ఎవ్వరూఇకనుండి మగ్గం కలిగియుండరాదు. ఏదైనా సహాయ కార్యక్రమం అవలంబించుటకై సరియైన లెక్కలు కావడానికి ఈ ఉత్తర్వు చేయబడిందని ఆదిలో అందరూ అనుకొన్నారుగాని ఇప్పుడు అది కాదని తేలుతున్నది.

విదేశాలకు ఎగుమతి చేయడానికై అత్యాధునిక పరికరాలు కల్గిన 14300 నూతన మగ్గాలను మిల్లులలో ప్రవేశపెట్టడానికి మిల్లు యజమానులతో పరిశ్రమల మంత్రులు శ్రీ కృష్ణమాచారి, శ్రీ కనుంగోగారలు చర్చిస్తున్నట్లు వార్తలు.

దీనికితోడు అంబర్ చరఖా కమిటీ సూచనలను ఆమోదించునట్లుగా భారత ప్రభుత్వం జూన్ 19న పత్రికా ప్రకటన చేసింది. వర్తమాన (1956-57) సంవత్సరంలో 75 వేల చరఖాలు ప్రవేశపెట్టాలని, 1957-58లో2లక్షలు ప్రవేశపెట్టనగునని ఈ కమిటీ సిఫార్సులు చేసింది. అంతేగాక అంబర్ చరఖాలు నూటికి 75 వంతులు చేనేత కుటుంబాలకే యివ్వాలని కూడా ఈ కమిటీ చెప్పింది.

సంఘటితంగావున్న పీవర్సు సొసైటీలకన్నా పెట్టుబడి సౌకర్యాలు చేయడానికి చేతులురాని ప్రభుత్వానికి పవర్ మగ్గాలు ప్రవేశపెట్టడానికి సర్వ సౌకర్యాలు తానే చేస్తానని చెప్పింది. అంతేగాక యీ విధానం "సహకార పద్ధతులలో పనిచేస్తున్న చేనేతవారికి లాభదాయకమైన ఉత్పత్తి మార్గాన్ని జూపడానికి అనువుగా" అనే కారణం విశేషంగా తగిలించింది.

వీటి కన్నిటికీ కారణం లేకపోలేదు. ఇప్పుడు పరిశ్రమశాఖలో మంత్రిగావున్న శ్రీ నిత్యానంద కనుంగోగారి నాయకత్వాన 1952లో నియమించబడిన "వస్త్ర పరిశ్రమ విచారణ సంఘం" (కనుంగో కమిటీ) నివేదికయే కారణం. ఈకమిటీ చేస్తగాలను దఫాలవారీగా పవర్ మగ్గాలుగా మార్చాలన్నది. మిల్లుల్లోని సాధారణ మగ్గాల స్థానంలో ఏటా 5 వేలు మరమగ్గాలుగా మార్చాలనీ, చేనేత పరిశ్రమ విస్తృతం కావడాన్ని అనుమతించరాదనీ చెప్పింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికను చదివితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థా విధానం గల మన దేశంలో చేనేతకు కూడా ఒక విశిష్ట స్థానం వుందని ఎవరికైనా స్పష్టం కాగలదు. ప్రణాళికను ఆమోదించి అమలుజరుపుకూ, ప్రణాళికా కాలంలోనే ఈవిధంగా దానికి విరుద్ధమయిన వస్త్రవిధానము ననుసరించడం ఆశ్చర్యంగా వుంది.

పరిస్థితులన్నీ సమీక్షించుకొనగా ఒకప్రక్కమిల్లుల్లో కొత్తమగ్గాలు పెట్టబడుతున్నవి. చేనేత రంగంలో పవర్ మగ్గాలను యిరికిస్తున్నారు. వేరొక ప్రక్క చేనేతవారికి అంబర్ చరఖాలను యివ్వజూస్తున్నారు. చేమగ్గాలకు యిక అంబర్ నూలే దిక్కయ్యేటట్లు తోస్తున్నది. పవర్ మగ్గాలను ప్రవేశపెడుతుండడంవల్ల క్రమముగా చేనేతపరిశ్రమ దానంతటదే ప్రాణాలు విడువగలదు. "పొమ్మనలేక పొగపెట్టినట్లు"గా ఈ విధానం వుంది. ఈ విధముగా పరిశ్రమను తొలగించజూడటం న్యాయం కాదు. విధిలేక చేనేతవారు ప్రతిఘటించక తప్పదు.

ఈ నిపత్సమయంలో చేనేత కాంగ్రెసు నాయకులు శ్రీ ప్రకడ కోటయ్య యం. యల్. ఏ. గారూ, చేనేతసంఘ నాయకులు శ్రీ పుత్సల సత్యనారాయణ యం. యల్. ఏ. గారూ ఒకే అభిప్రాయాలను ప్రకటించారు. కాబట్టి రాజకీయ విభేదాలతో నిమిత్తంలేక ఉభయ సంస్థలూ సమిష్టిగా కృషిచేయవలసిందని మిక్కిలి కోరుతున్నాను.

ఇట్లు,

బంకా చిన్న రామప్ప,

ఉరవకొండ.

కోడూరు హెల్త్ ఇన్‌స్పెక్టరువద్ద దొంగమందులు

మహాశయా !

నివితాలూకా కోడూరు ఫిర్కాలో మలేరియా హెచ్చుగా వుండుటచేత మలేరియా ప్రాంతంగా ప్రకటించి కోడూరులో ఒక ఆఫీసు పెట్టి ఒక ఇన్‌స్పెక్టరు, యిద్దరు హెడ్డు అసిస్టెంట్సు, సీజనులో సుమారు 10 మంది కూలీలతో ఆ ప్రాంతంలో మందులు చల్లించి, మలేరియా బిళ్ళలు యిస్తూ వుండేవారు. ఈ ప్రాంతానికి సుమారు రెండు సంవత్సరముల క్రిందట జి. సత్యనారాయణ అనువారిని ఇన్‌స్పెక్టరుగా నియమించినారు. ఈయన ఈప్రాంతానికి వచ్చినప్పటి నుండి గ్రామాలవెంట వెళ్ళటం పూర్తిగామానివేసినారు. నుదుటుకూడా నీటిలో కలపవలసినంత కలపకుండానూ, మలేరియా ప్రాంతానికి బిళ్ళలు వచ్చినవని పంచకుండా తమ ఇష్టులకు, చుట్టాలకు ఎక్కువ పంపుకునేవారు. మూలీలను తమ స్వంతపనిచేయించుకుంటూ అందరనూ మందు కొట్టుటకు పంపక, వచ్చిన మందును సకాలంలో చెల్లించేవారు కాదు. దోమలుఎక్కువగావున్నాయి; మందు చల్లించమని ప్రజలు అడిగితే, ఇంకా మాకు ఆర్డర్లు రాలేదని, సీజను రాలేదని బుకాయించి కూలీలను తమ పనులు చేయించుకొనేవారు. ఈయనకు ఈ నెలలో ట్రాన్సఫర్ రావటం మూలంగా 27—6—56 న బయలుదేరి వెళుతున్నారని, లోగడ నుండి గవర్నమెంటువారు సమ్మతి చేసిన మందులు ఖర్చుకాని మిగుల్చుకుని గుంటూరు తీసుకువెళుతున్నారని తెలిసింది. ఈ విషయం తెలియగానే నేను అవనిగడ్డ వెళ్ళి తాలూకా మలేరియా యాంటి మాలజిస్టుగారికి తెలియజేసి 28-6-56 ఉదయం బండ్లపై వెళ్ళుచున్న సుంకును పులిగడ్డవద్ద ఆపినాను. ఉదయం 8-30 గంటలకు అవనిగడ్డ పోలీసు యస్. ఐ. హెడ్ కానిస్టేబుల్‌ను వెంట బెట్టుకుని మలేరియా ఆఫీసరు వచ్చి బండ్లపైవున్న పెట్టెలను తనిఖీ చేయగా రెండు సంవత్సరములపూర్వం గవర్నమెంటు సప్లయిచేసిన యాంటీ మస్కిటో క్రీము అయిదు సీసాలతీయగా డబ్బాలు, 88. డి. డి. టి. వచ్చిన స్టాకిస్టులవద్ద వస్తువులు దొరికినవి. నాముగ్రివారు స్వాధీనంచేసుకున్నారు. ఇంకాకొన్ని మందులువారిబంధువులకు పంపినారని తెలిసింది. ఈ విషయం విశాఖపట్నంలోని రీజనల్ మలేరియాలజిస్టుగార్కి కూడా తెలియజేయబడింది. ఈ రకంగా ప్రజావుపయోగం నిమిత్తం గవర్నమెంటు సప్లయిచేయు మందులను అమ్ముకొనుట, బంధువులకు యిచ్చుకునే యిలాంటివారిపై చర్య తీసుకొని గవర్నమెంటు ఆస్తిని దుర్వినియోగం గాకుండా చూడవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు,

చల్లపల్లి శ్రీనివాసరావు,

కోడూరు.

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ రైలులో డోరంగాబాద్ వెళ్ళారు. అబంగా ఎల్లోరాలను దర్శిస్తారు.

షార్ట్‌హాండు పరీక్షాఫలితాలు

మద్రాసు, జూలై 3

1956 ఏప్రిల్ నెలలో టెక్నికల్ పరీక్షలకు హాజరైన అభ్యర్థుల్లో ఈ క్రిందివారు ఉత్తీర్ణులయారు.

ఇంగ్లీషు (లోయర్‌గ్రేడు)

మొదటి శ్రేణి

బాపట్ల : 3419 మాత్రమే.

కడప : 5568 5570.

రెండవ శ్రేణి

బరంపురం : ఎవరూ లేరు.

విశాఖపట్టణం : 132 133 134 135 238 250.

విజయనగరం : 569 571 572 614.

కాకినాడ : 704 914 944.

రాజమండ్రి : 1483 1494 1496.

అనులాపురం : ఎవరూ ప్యాసు కాలేదు.

ఏలూరు : 1755 1941 1946.

బందరు : 2209 2287 2401 2526.

విజయవాడ : 2644 2716.

బాపట్ల : 3534 3541 3549 3597.

గుంటూరు : 3786 3814 3852 3853 3879 3981 4061 4118 4213 4223 4295.

నెల్లూరు : 4429 4483 4485 4607 4639 4627 4628.

కర్నూలు : 4876 మాత్రమే.

అనంతపురం : 5368 మాత్రమే.

కడప : 5569 5571 5607.

చిత్తూరు : 5755 5864 5977.

ఇంగ్లీషు (హైయ్యర్)

రెండవ శ్రేణి

బరంపురం : ఎవరూ లేరు.

విశాఖపట్టణం : 144 మాత్రమే.

విజయనగరం : ఎవరూ లేరు.

కాకినాడ : 686 మాత్రమే.

రాజమండ్రి : ఎవరూ లేరు.

ఏలూరు : ఎవరూ లేరు.

బందరు : 2219 2222.

విజయవాడ : 2659 మాత్రమే.

బాపట్ల : 3539 3601.

గుంటూరు : 4228 మాత్రమే.

నెల్లూరు : ఎవరూ లేరు.

కర్నూలు : 4840 4844 4849 4917 5113.

అనంతపురం : ఎవరూలేరు.

కడప : ఎవరూ లేరు.

చిత్తూరు : ఎవరూలేరు.

ఆంధ్ర యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

బి. ఎస్ సి. ఆనర్సు మేథమెటిక్స్

వాల్తేరు, జూలై 2

మార్చి, ఏప్రిల్ 1956 లో బి.ఎస్. సి. (ఆనర్సు) పరీక్షకు హాజరైన వారిలో ఈక్రింది సంఖ్యలు కలవారు ఉత్తీర్ణులయ్యారు.

లెక్కలు

ప్రథమ శ్రేణి : 372 379.

ద్వితీయ శ్రేణి : 374 375 377.

మూడవ శ్రేణి : 371 374 ఎ 376 380 381 383.

క్వాలిఫైడ్

బి. ఎస్ సి. పాస్ డిగ్రీ

373 378.

పార్టు 1

(కెమికల్ టెక్నాలజీ మెయిన్)

జనరల్ ఇంజనీరింగ్

మొదటిశ్రేణి : 578.

ద్వితీయశ్రేణి : 577 579 580 582 583.

మూడవశ్రేణి : 576 581.

తెలుగు (లోయర్)

మొదటి శ్రేణి

విజయవాడ : 3103. ఎ.

రెండవ శ్రేణి

కాకినాడ : 986.

రాజమండ్రి : ఎవరూలేరు.

ఏలూరు : ఎవరూలేరు.

బందరు : 2226 2342 2471.

విజయవాడ : 2791.

అనంతపురం : 5506 5507.

తెలుగు (హైయ్యర్)

రెండవ శ్రేణి

ఏలూరు : ఎవరూలేరు.

బందరు : 2424 2425 2576.

కర్నూలు : 5101.

షార్ట్‌హాండ్ (హైస్పీడ్ టెస్ట్) 150 మాటలు

మొదటిశ్రేణి : ఎవరూలేరు.

రెండవశ్రేణి : కర్నూలు 4853 4855 5123.

180 మాటలు

ఎవరూ ప్యాసు కాలేదు.

పంచాయితీ ఎన్నికలు

మరికొన్ని గ్రామాల ఫలితాలు

తుని, జూన్ 2

తుని మేజరు పంచాయితీబోర్డుకు ఈ క్రింది 16 మంది అభ్యర్థులు ఎన్నికయారు. శ్రీయుతులు రాజావల్సవాయ వెంకటసింహాద్రి నుంధ్రదయ్య, జగపతిరాజు బహద్దూర్, సేనాని కామరాజు, పోలిసానిపల్లి నాగేశ్వరరావు, మామిడి సూర్యనారాయణమూర్తి, త్రిపురారి సూర్యనారాయణ, దాసరి బుల్లెయ్య, పాలిమేర రామునాయుడు, తేనె గంగారావు, పేరూరి వెంకట్రాజు, వర్సవాయి వెంకటపతిరాజు, వర్సవాయి పెరుమాళ్ళరాజు, ఈరంకి వెంకట్రావు, పైల సాంబమూర్తి, కొల్లాబత్తుల పోతయ్య (కి), గుర్దాటి వెంకట్రావు (కి) గార్లు.

వీరిలో మొదటి 9 మంది మాజీ ప్రెసిడెంటు పక్షీయులు. వీరుగాక శ్రీమతి చంద్రభదనగారు కూడా స్త్రీ సభ్యురాలుగా ఎన్నికయ్యారు.

కట్టుబోలు

విశాఖజిల్లా యలమంచిలితాలూకా కట్టుబోలు గ్రామ పంచాయితీకి శ్రీయుతులు ఇళ్ళపు సాంబయ్య నాయుడు (కమ్యూ), డప్పీరు నరసింహమూర్తి (కమ్యూ), నేలల సింహాచలం (కి - క. ప, అ) కొంపూరు కన్నాలు (స్వ), కంతంరెడ్డి సన్యాసిరావు (స్వ), పైలు పెంటయ్య నాయుడు (స్వ) గార్లు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

పొన్నెకల్లు

గుంటూరుజిల్లా పొన్నెకల్లు పంచాయితీలోని మొత్తం 9 స్థానాలకూ ఆరింటిలో కమ్యూనిస్టు అభ్యర్థులు గెలుపొందారు. మిగతా మూడింటిలో కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికయారు. గెలిచిన కమ్యూనిస్టు అభ్యర్థులు : శ్రీయుతులు నాసరి గోపాలు, నూతిక్కి చిన యేసు, రావి వెంకయ్య, దామినేని యల్లి రామయ్య, కసుకుర్తి రామకోటయ్య, గుర్రం కోటయ్యగార్లు.

చింతగుంపల

ఒంగోలు తాలూకా చింతగుంపల పంచాయితీకి శ్రీయుతులు పచ్చా వెంకటేశ్వర్లు, చేగూడి సుశీలారావు, కాటుకూరి ఆంజనేయులు, కరణం వెంకటేశ్వర్లు, కరణం వెంకట్రాయుడు, కరణం వెంకటాద్రిగార్లు ఎన్నికయ్యారు. వీరిలో మొదటి ముగ్గురు కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులు, మిగతావారు స్వతంత్రులు.

ఉప్పలపాడు

బాపట్ల తాలూకా ఉప్పలపాడు పంచాయితీకి శ్రీయుతులు మారెళ్ళ సత్యనారాయణ (కాం), నాగిశెట్టి నాగేశ్వరరావు (క. పా. సా.), తుమ్మల వెంకయ్య (కమ్యూ), బాలినేని సుబ్బారావు (కమ్యూ), యింటూరి అబ్బయ్య (క. పా. సా.), పరిటాల వెంకటేశ్వర్లు (క.పా.సా.), కొప్పుల సుబ్బారావు (కి), కనపర్తి వెంకటేశ్వర్లు (క. పా. సా.).

బ్రాహ్మణకోడూరు

బ్రాహ్మణకోడూరు పంచాయితీకి యీక్రిందివారు పోటీలేకుండా ఎన్నికయారు. శ్రీయుతులు ఉప్పుమావులూరి నాగభూషణం, కొత్తపల్లి సుబ్బారావు, వీరారపు నాగలింగం, దేవరకొండ కనకయ్య, ఓంటేలు వెంకట్రాయుయ్య, ఓసూరి క్రిష్ణమ్మ, తెల్లంకొండ అంకమ్మ, సజ్జా కోటేశ్వరరావుగార్లు.

కురిచేడు

నెల్లూరుజిల్లా కురిచేడుపంచాయితీకి శ్రీయుతులు కురంగి బాలకోటయ్య, వెనుగొండపుల్లారెడ్డి (మాజీఅధ్యక్షులు) ప్రతిమా కోటయ్య, ప్రత్తి తిరుపతయ్య, బొనిగిల నరసయ్య, నుసుం కోటిరెడ్డి, ఆవుల బసవయ్యగార్లు ఎన్నికయారు.

వీరందరూ గ్రామ సేవాసంఘ అభ్యర్థులు. వీరిని కమ్యూనిస్టుపార్టీ బలపర్చింది. ఈ ఎన్నికల్లో పోటీచేసిన తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మేరువ నాగిరెడ్డిగారితో సహా వారిఅనుయాయులంతా ఓడిపోయారు.

పంచదార కార్మికుల స్థితిగతులు: రాష్ట్రసంఘ కార్యవర్గంలో చర్చ

తుంపాల, జూలై 1

ఆంధ్రరాష్ట్ర పంచదార కార్మిక సంఘ కార్యవర్గం జూన్ నెల 24-25 తేదీలలో శ్రీ కె. ఎస్. శాస్త్రిగారి అధ్యక్షతను తుంపాలలో జరిగింది. ఆంధ్రలోని పంచదార కార్మికుల స్థితిగతులపై జూలై మూడవ వారంలోగా ప్రభుత్వానికి ఒక నివేదిక పంపాలని సమావేశంలో తీర్మానించారు. అయిదుగురు రాయబారవర్గ సభ్యులను ఎన్నుకొంటూ ఈ రాయబార వర్గంలో పాల్గొనడానికి అనుబంధ సంఘాలు ఒక్కొక్క ప్రతినిధిని పంపించవలసినదిగా తీర్మానించారు.

పంచదార పరిశ్రమలో కార్మికుల స్థితిగతులు ఇతర పరిశ్రమలలోని వారితో పోల్చి చూసుకుంటే చాలా నికృష్టంగా ఉన్నాయనీ, ఇట్టి స్థితిలో పోటీ సంఘాలు పెట్టడం అనర్థదాయకమనీ, అందుచేత విభేదాలు మాని ఐక్యంగా కార్మికుల కోర్కెల కోసం పోరాడాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్‌తో సహకరించాలని, విభేదాలు పరిష్కరించాలని కోరింది.

ట్రేడ్‌యూనియన్ ఐక్యత

దేశంలో ఇప్పుడు నాల్గు అఖిల భారత ట్రేడ్‌యూనియన్లున్నాయి. ఈ వీలికను అవకాశంగా తీసుకొని పెట్టబడిదారులు, ప్రభుత్వము కార్మిక సమస్యలపట్ల నిర్లక్ష్యభావం వహించుతున్నారు. దీనివలన కార్మికవర్గం ఎంతో నష్టపడుతోంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిర్వహణలో కార్మికులను ఎదుర్కొనే సమస్యల దృష్ట్యా ఐక్యకృషి కావాలని అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, హింద్ మజ్దూర్ సభా, జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, యునైటెడ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకూడా తమ తీర్మానాల ద్వారా ఎలుగెత్తి చాటాయి. అందుచేత ఈనాల్గు కార్మిక సమాఖ్యలు ఐక్యమవడానికి శీఘ్రతలో సకార్మికులు, ముఖ్యంగా ఆంధ్రలోని కార్మికులు, కార్మిక సంఘాలు తోడ్పడాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర పంచదార కార్మిక సంఘం అందుకు పూర్తిగా తోడ్పడుతుందని ప్రకటించింది.

యజమానులకు, కార్మికులకు మధ్య వచ్చే పారిశ్రామిక వివాదములను లేబరు ఆఫీసరులద్వారా పరిష్కరించకుండా సంవత్సరాల తరబడి కాలయాపన జరుపుతున్నారు. అదీగాక పక్షపాతంతో వ్యవహరించుతున్నారు (ఏకీకరణ వివరణలోను, సామర్థ్యకోట వివరణలోను అనుసరించిన పద్ధతి). వివాదములను కాలయాపన జరుగకుండా పరిష్కరించుటకుగాను, పరిష్కారముకాని ముఖ్య తగవులను ట్రిబ్యూనల్‌కు పంపవలసినదిగాను ప్రభుత్వమునుతోడుతూ మరొతీర్మానం చేశారు.

ఉయ్యూరు ఫ్యాక్టరీ కార్మిక సంఘం కోర్కెలపై వివారణ జరిపి ప్రభుత్వం పంపిన సిఫారసులు కార్మికులకు నష్టదాయకంగా వున్నాయి గనుక వాటిని ట్రిబ్యూనల్‌కు పంపవలసిందిగా యీ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ఫెడరేషన్ జమా ఖర్చుల్ని ఆమోదిస్తూ మరొక తీర్మానం చేశారు.

కొండమీది బండ జారి ఇద్దరి మరణం

విజయవాడలో

విజయవాడ, జూలై 3

విజయవాడ రామరాజనగర్‌లో కొండమీదినుండి పెద్దబండ దొర్లినప్రమాదంగా క్రింద ఇంట్లోఉన్న తల్లి, పిల్లవాడు మరణించారు.

దొర్లినబండ పెద్దదవటంచేత ఇంటి కప్పును దూసుకొంటూ మంచంమీద నున్న తల్లీ-ఇద్దరు పిల్లలపై పడింది. తల్లీ, ఒక పిల్లవాడూ మరణించారు.

కాళహస్తి తాలూకా గ్రామోద్యోగ సంఘం

కాళహస్తి, జూలై 1

కాళహస్తి తాలూకా గ్రామోద్యోగుల సంఘాన్ని రాయలసీమ గ్రామోద్యోగుల సంఘానికి (పెనుకొండ) అనుబంధించవలయునని కార్యవర్గం తీర్మానించింది.

హైద్రాబాద్ రాష్ట్ర విభజన చట్టవిరుద్ధం

హైకోర్టులో అర్జీ దాఖలు

హైద్రాబాద్, జూలై 2

హైద్రాబాద్ రాష్ట్ర విభజన న్యాయసమ్మతం కాదంటూ, శ్రీకిషన్ అనే బారిస్టర్ హైద్రాబాద్ హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై నేడు వాదనలు జరిగాయి.

ఈ పిటీషన్‌పై గత ఏప్రిల్‌లో కొంతవాదన జరిగింది. ఆ సందర్భంలో 82ఏళ్ళవయస్సుగలపిటీషనర్ కోర్టులో మూర్ఛపోవడం వల్ల కేసు విచారణ వాయిదాపడింది.

హైద్రాబాద్ రాజ్యాంగ రీత్యా ఇండియాలో భాగంకాలేదని, అందుచేత రాష్ట్రవిభజన చట్ట విరుద్ధమనీ పిటీషనర్ వాదన. ఈ రిట్‌పై విచారణ జరుగుతుండగానే, ఆయన మరొక అర్జీదాఖలుచేశారు. హైద్రాబాద్ రాష్ట్ర విభజనకై జరుగుతున్న ప్రచారం, ప్రజలలో ఉద్రేకాలను రెచ్చగొట్టుతోందని ఆ అర్జీలో తెలిపారు.

నేడు శ్రీ కిషన్ కోర్టులో వాదిస్తూ, హైద్రాబాద్ ఒకవేళ భారతదేశంలో చేరిందని భావించినప్పటికీ, హైద్రాబాద్ రాష్ట్ర ప్రజలు రాష్ట్రవిభజనను కోరడం లేదన్నారు. కేంద్రం ఈ రాష్ట్ర విభజనకోసం అన్నివిధాలా ప్రయత్నిస్తోందన్నారు.

ఈ దశలో జస్టిస్ పి. జగన్మోహన్ రెడ్డి జోక్యం చేసుకుని, పిటీషనర్ చెపుతున్నది ఏదైనా సభలో ఉపన్యాసంగా బాగుంటుందని, పత్రికలకు కూడా అది ఆసక్తి కలిగిస్తుందని అన్నారు. కాని ఇక్కడ కోర్టులో పిటీషనర్, రాజ్యాంగం ప్రకారం తనకుగల ఏ హక్కులకు భంగం కలిగించబడుతూందో చెప్పాలన్నారు.

పిటీషనర్ జవాబు చెబుతూ కోర్టు వారే విషయాలను పరికిలించి, ప్రజలకు హానికలిగించే వాటిని తొలగించవలసి వుంటుందన్నారు.

విచారణ మళ్ళీ జూలై 4న జరుగుతుంది.

దేశీయ వైద్యంపై బిల్లు

ఆంధ్ర ఆయుర్వేద వైద్య మండలి ప్రత్యేకసభ సవరణలు

విజయవాడ, జూలై 1

శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ ఆవరణలో జరిగిన ఆంధ్ర ఆయుర్వేద వైద్యమండలి ప్రత్యేక సభకు శ్రీ వస్తాదు వెంకటస్వామిగారు అధ్యక్షత వహించారు. మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ.కవిరాజ మోహన్ ప్రత్యేకసభయొక్క ఆశయాన్ని వివరిస్తూ ఇటీవల ఆంధ్ర ప్రభుత్వం దేశీయ వైద్యులపై ప్రకటించిన చిట్టు బిల్లును పరిశీలించి సవరణలు అందచేయుటకు తగిన అవకాశం యేర్పరచిన సంగతి ప్రస్తావించారు. సభకు రాష్ట్రమంతటి నుండి ప్రతినిధులు వచ్చారు. సభలో శ్రీయుతులు వస్తాదు వెంకటస్వామి, శ్రీ ప్రకాశ చంద్ర శతపతి, ముక్కామల వెంకటశాస్త్రి, కం. విష్ణువర్ధనరావు, జి. సుబ్బరాయుడు, జి. వెంకటేశ్వర్లు, ఎ. నాగభూషణం, యం. యస్. చక్రవర్తి, శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి, చక్రవర్తుల నరసింహాచార్యులు మొదలైనవారంతా పాల్గొన్నారు.

చట్ట స్వరూపం, సవరణలు వివరంగా చదువబడిన తరువాత స్వల్ప సూచనలతో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. ఒక రాయబార కమిటీని చేయుటతో సభ ముగింపబడింది.

నెల్లూరు జిల్లా రైతుసంఘం

8వ తేదీన విస్తృతసమావేశం

హైద్రాబాదు, జూలై 3

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యదర్శి బిస్వాలెడ్డి శంకరయ్య (యం. ఎల్. ఏ.) గారు ఇలా వ్రాస్తున్నారు.

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ విస్తృత సమావేశము ఈ నెల 8వ తేదీ ఉదయం 8 గంటలకు నెల్లూరులోని జిల్లా రైతుసంఘ కార్యాలయములో జరుగుతుంది.

జిల్లా రైతుసంఘ కార్యవర్గ సభ్యులు, తాలూకా రైతుసంఘ అధ్యక్షు, కార్యదర్శులు రైతు ఉద్యమ కార్యకర్తలు ఇదే నోటీసుగా భావించి సమావేశానికి హాజరు కావాలని కోరుచున్నాను.

రైతుసంఘ నిర్మాణానికి సంబంధించిన ముఖ్య సమస్యలు చర్చించబడుతాయి. ఆంధ్రరాష్ట్

శ్రీ నెహ్రూకు లండన్ 'నగర స్వాతంత్ర్యం'

లండన్, జూలై 3

ప్రధాని నెహ్రూకు "లండన్ నగర స్వాతంత్ర్యం" లాంఛనంగా నేడిక్కడ ప్రదానం చేశారు.

శ్రీ నెహ్రూతోపాటు న్యూఫౌండ్ లాండ్ ప్రధాని సిక్స్మిత్ లండన్‌కు కూడా ఆ గౌరవం ఇచ్చారు.

సిటీ ఛాంబర్లేన్ సర్ ఇర్వింగ్ గారు ప్రసంగిస్తూ, ప్రాచ్య పశ్చిమదేశాల మధ్య సామరస్య సాధనకు కృషి చేస్తున్న దిట్టగా శ్రీ నెహ్రూను అభివర్ణించారు.

అటుతర్వాత సర్ ఇర్వింగ్ ప్రసంగానికి జవాబు చెప్పుతూ శ్రీ నెహ్రూ యిలా అన్నారు :

"భారతదేశం మహా ప్రజాతంత్ర దేశంగా పరిణామం చెందింది. రాజకీయ స్వాతంత్ర్యం సాధించుకొన్న తర్వాత భారతదేశం ఆర్థికాభివృద్ధిని సాధించుకొంటోంది."

బర్మా నూతనప్రభుత్వ విధానాలు

ప్రధాని యుదాన్వే వివరణ

రంగూన్, జూలై 3

విదేశ వ్యవహారాలలో తటస్థ విధానానికి తన ప్రభుత్వం కట్టుబడివుంటుందని బర్మా కొత్త ప్రధాని యుబాన్వే నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో స్పష్టంచేశారు.

బర్మా ప్రభుత్వంయొక్క దేశీయ, వైదేశిక విధానాలను వివరించే లిఖితపూర్వక ప్రకటనను ఆయన పత్రికలవారికి పంచిపెట్టారు.

బర్మా ప్రభుత్వంయొక్క దేశీయ, వైదేశిక విధానాలలోని ముఖ్యాంశాలు ఇవి :

అన్నిదేశాలతోను బర్మా ప్రభుత్వం స్నేహ, సత్సంబంధాలను నెలకొల్పుకోటానికి పాటుబడుతుంది. సుస్థిర శాంతిస్థాపనకు, సైనిక కూటాల రద్దుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తుంటుంది.

జాతీయాదాయాన్ని పెంపొందించటానికి బర్మాప్రభుత్వం పాటుబడుతుంది.

వైదేశిక బాకాలను పెంచి, అయిన బాటుదార్లను అణచటానికి కఠినం కట్టుకొని పనిచేస్తుంది.

నష్టపరిహారం చెల్లించటంద్వారా భూసంస్కరణలను బర్మా ప్రభుత్వం అమలుజరుపుతుంది.

చైనాకు నేపాల్ సాంస్కృతిక సంఘం

ఖాట్మండూ, జూలై 3

చైనా ప్రభుత్వం ఆహ్వానంపై నేపాల్ నుంచి ఇరవై మంది సభ్యులతో సాంస్కృతిక, సద్భావసంఘం చైనాకు రేపు బయలుదేరుతుంది.

నేపాల్ విద్యాశాఖ మంత్రి ప్రతినిధి వర్గానికి నాయకులుగా వుంటారు. వీరు చైనాలో మూడు వారాలు పర్యటిస్తారు.

రామన్న ఎన్నికలపై జరుగుతున్న ఏర్పాట్లు

6 రాష్ట్రాల ప్రధాన ఎన్నికోద్యోగులచర్చలు

కలకత్తా, జూలై 3

ఎన్నికలలో వోటుచేసే పద్ధతిని యింకా సులభతరం చేయటం ఎట్లా అన్న విషయాన్నిగురించి యిక్కడ మూడుగోష్ఠులుగా సమావేశమవుతున్న ప్రధాన ఎన్నికోద్యోగులు చర్చించారు. తూర్పు ప్రాంతంలోని ఆరు రాష్ట్రాల ప్రధాన ఎన్నికోద్యోగులు యీ చర్చలలో పాల్గొన్నారు.

బ్యాలెట్ కాగితాలపైనే అందరి అభ్యర్థులపేర్లు అచ్చువేయించి, తమకు నచ్చిన అభ్యర్థిపేరుకు ఎదురుగా వోట్లపెట్టే పద్ధతిని గుర్తుపెట్టేస్థలం బాగుంటుందన్న సూచనను వారు చర్చించారు. ఆ విధంగా గుర్తుపెట్టబడిన బ్యాలెట్ కాగితాన్ని వోట్లుపెట్టేలో వేయాలి. అలా చేసినప్పుడు యిప్పటి లాగా ప్రతి అభ్యర్థికి ఒక్కొక్క పెట్టె వొప్పున పెట్టవలసిన ప్రయాస తప్పిపోతుంది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సుకుమార్ సేన్ ఈపద్ధతిని గురించి పత్రికావిలేఖరులకు వివరించిచెప్పారు.

ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించిన పక్షంలో, మొదట ఈ పద్ధతిని పట్టణాలలో మాత్రం ప్రవేశపెట్టి, దాని మంచి చెడులను పరిశీలిస్తామని శ్రీ సుకుమార్ సేన్ అన్నారు.

ఈపద్ధతి అవలంబించితే బ్యాలెట్ పెట్టెలను గల్లంతు చేయకుండా నివారించవచ్చునని ఆయన అన్నారు.

ఎన్నికలకు అవసరమయ్యే బ్యాలెట్ పెట్టెల సంఖ్య, పోలింగ్ స్టేషన్ల వివరాలు మున్నగువాటిని గురించికూడా వారు చర్చించారు.

చైనాలోని జపాను యుద్ధ ఖైదీల విడుదల

స్వదేశాగమనం

టోకియో, జూలై 3

నవచైనా ప్రభుత్వంచే విడుదల చేయబడిన మూడు వందల మంది పైచిలుకు జపాను యుద్ధ ఖైదీలు నేడు స్వదేశం చేరుకొన్నారు.

ఈ ఖైదీలంతా నీలిబట్టపు చైనా దుస్తులను ధరించి వున్నారు. చైనీస్, జాపనీస్ భాషలలోని జాతీయ గేయాలను సమష్టిగా గానం చేస్తూ వారు స్వదేశంలోకి అడుగుపెట్టారు.

ఇంకా చైనాలో నిర్బంధించబడి వున్న యుద్ధఖైదీలను వారి వారి బంధువులువచ్చి కలుసుకొని మాట్లాడటానికి చైనాప్రభుత్వం అనుమతించిందని ఈ యుద్ధఖైదీలతోపాటు వచ్చిన జపాన్ రెడ్‌క్రాస్ ప్రతినిధి వెల్లడించారు.

వ్యవసాయ సంస్కరణల ప్రాధాన్యం

కాంగ్రెసుఅధ్యక్షుని స్పష్టీకరణ

మాఫీర్, జూలై 3

ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటున్న అత్యంత తక్షణ సమస్యలలో వ్యవసాయ సంస్కరణలు ఒకటని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

వ్యవసాయ సంస్కరణల సమస్యను పరిష్కరించటం పైననే కాంగ్రెసు జయాపజయాలు ఆధారపడి వుంటాయని ఆయన స్పష్టం చేశారు.

"మహాత్మాగాంధీ సర్వోదయ సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొన్నారు. అలాంటి సమాజంలో ఒకవ్యక్తి వేరొక వ్యక్తిని పీడించటం అంటూజరగదు ప్రతివ్యక్తి కూడాతన శ్రమశక్తి ఫలితాన్ని సగౌరవంగాను ప్రశాంత వాతావరణంలోను అనుభవించేందుకు అవకాశ మూటుంది." అని శ్రీ ఢేబర్ అన్నారు.

బహిరంగసభలో శ్రీ ఢేబర్‌కు 28 వేల రూపాయలనిధిని సమర్పించారు.

నైరోబీనగరానికి రాధాకృష్ణ ఆగమనం

నైరోబీ, జూలై 3

సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలలో తన పర్యటనను ముగించుకొన్న ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ విమానంలో నేడు నైరోబీ చేరుకొన్నారు.

కెన్యా గవర్నర్ సర్ ఎల్డ్రిడ్ చేంగ్, కెన్యా ప్రభుత్వోద్యోగులు విమానాశ్రయంలో శ్రీ రాధాకృష్ణన్‌కు స్వాగతమిచ్చారు.

డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణ నేటి రాత్రి యిక్కడ భారత కమిషనర్ శ్రీ క్రిష్ణమూర్తి గృహంలో గడిపి రేపు రోడేషియాకు బయలుదేరి వెళ్తారు.

నవచైనా పరిగణనకు సిరియా నిర్ణయం

సిరియా ప్రధాని ప్రకటన

బీరుట్, జూలై 3

నవచైనాను గుర్తించటానికి తన ప్రభుత్వం నిశ్చయించిందని సిరియా ప్రధాన మంత్రి పాలీ అల్ అస్సలీ నేడిక్కడ ప్రకటించారు.

నవచైనాను గుర్తించిన ఆరవ దేశాలలో సిరియా కూడవది. గత మే 16వ తేదీన ఈజిప్టు ప్రభుత్వం నవచైనాను గుర్తించిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ యి. హెచ్. పరమేశ్వరన్ మృతిపట్ల ఖాళీ అయిన మద్రాసు కౌన్సిల్‌లోని ఉపాధ్యాయ నియోజకవర్గానికి సెప్టెంబరు 10 నాటికి ఎన్నికలు జరగాలని ఎన్నికలసంఘం ప్రకటించింది.

గోవా పీపుల్సుపార్టీపై భారత ప్రభుత్వ దాడి

వార్తా బులిటెన్లను ప్రచురించరాదని బెల్గాంలో సమాచార బ్యూరోపై ఆంక్షలు

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 4

గోవా రంగం నేడు పైకి అంతా శాంతియుతంగానే కనపడుతున్నప్పటికీ గోవా స్వాతంత్ర్యోద్యమంలోని ఒకభాగాన్ని పూర్తిగాతుడిచిపెట్టివేయడానికి ప్రభుత్వం యత్నించుతున్నట్లు ఢిల్లీలోని గోవా ఉద్యమవర్గాల ద్వారా తెలియవస్తోంది.

గోవా పీపుల్సుపార్టీవారి సమాచార బ్యూరోను మూసివేయవలసిందిగా బెల్గాంలోని పోలీసు అధికారులు ఆజ్ఞలు జారీచేశారు. జూన్ 26 వ తేదీన నగర్వాలా అనే పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేక పోలీసు ఆఫీసర్ సమాచార బ్యూరో కార్యదర్శిని పిలిపించి ఇకనుండి బులెటెన్లను ప్రచురించడం మానివేయాలని ఆదేశించాడు. బెల్గాంనుండి 24గంటల్లో వెళ్ళిపోకపోతే కాల్చి చంపుతానని కూడా బెదరించాడు.

అంతేకాదు; ఈ బులిటెన్లలోని వార్తలను ప్రచురించే "బాంబాయి క్రానికల్" పత్రికను ఇకనుండి అసమాచార బ్యూరో పంపేవార్తలను ప్రచురించవద్దని ప్రభుత్వాధికారులు ఆదేశాలుపంపినట్లుకూడా తెలుస్తోంది.

గోవా పీపుల్సుపార్టీ నాయకులలోని కొందరి ఇండ్లను కూడా పోలీసులు యిటీవల సోదాచేశారు. ఇలా సోదా చేయడం ఇంతకుముందెప్పుడూ జరగలేదు.

ఒప్పందం కుదిరాక అమలు జరపాలిసందే

హింద్ మజ్దూర్‌సభ పిటీషనును త్రోసివేస్తూ బొంబాయి హైకోర్టు తీర్పు

బొంబాయి, జూలై 3

పూనాలోని ఎస్కోలమిటెడ్ యజమానులకూ, కార్మికులకూ 1955 ఏప్రిల్‌లో జరిగిన అయిదేళ్ళ ఒడంబడికను రద్దుపరచాలంటూ పూనా హింద్ మజ్దూర్ సభ పెట్టిన పిటీషనును బొంబాయి హైకోర్టు చీఫ్ జస్టిస్, జస్టిస్ శ్రీ దీక్షిత్ గారలు తోసివేశారు.

1955 జనవరి 30 న ఎస్కోలమిటెడ్ పనివారు సమావేశమయి కంపెనీ యజమానులతో సంప్రదించడంకోసం ఒకరిని ఎన్నుకొన్నారు. జీతాలు, భత్యాలు, సెలవు సౌకర్యాలుగురించి వచ్చిన తగాదా పరిష్కారానికై వారు చర్చలు ప్రారంభించదలిచారు.

ఎస్కోలమిటెడ్ కార్మిక ప్రతినిధులతో చర్చలు జరగాలన్నారు. ప్రభుత్వపు లేబర్ ఆఫీసరును కలుసుకొన్నారు. ఆయన కార్మికులను సమావేశపరచి సంప్రదింపులకై ప్రతినిధుల ఎన్నిక జరిపించాలని కోరారు.

మార్చి 17 న ఆ ప్రకారం కార్మికులు సభ జరిపారు. అయిదుగురు ప్రతినిధుల్ని ఎన్నుకొన్నారు. వారూ యజమానుల ప్రతినిధులూ చర్చించి ఒక సెటిల్‌మెంటు తయారుచేశారు. ఏప్రిల్ 7 వ తేదీన దానిని తీసుకొని లేబర్ ఆఫీసరును కలుసుకొన్నారు.

ఏప్రిల్ 11 న లేబర్ ఆఫీసరు ఆ ముసాయిదా ఒడంబడికను చూసి షరతులలో ఒకదానిని సవరణ చేయించారు. దానికి ఉభయులూ అంగీకరించారు. తర్వాత కార్మిక ప్రతినిధులు తమ తోడివారిని కలుసుకొని సంప్రదించారు. అదే రోజున రెండుపక్షాలవారూ ఒప్పందం మీద సంతకాలు పెట్టారు.

ఆ ఒప్పందం జీవితం అయిదేళ్ళు.

అటు తర్వాత ఏప్రిల్ లో పూనాహింద్ మజ్దూర్‌సభ ఏర్పడింది. జూన్ 1న రిజిస్టరయింది. తర్వాత కార్మికుల తరపున యజమానులవద్ద కొన్నిడిమాండ్లు పెట్టారు. వారు నిరాకరించగా లేబర్ ఆఫీసరును కలుసుకొన్నారు. అది వరకు ఒప్పందం కుదిరిన కోరికలనే పునఃపరిశీలన జరపాలంటే ఆఫీసరు అంగీకరించలేదు. వారు హైకోర్టులో దరఖాస్తు పెట్టారు. తగాదా సమస్యను పరిష్కరించేటట్లు లేబర్ సహాయ కమిషనరుకూ, పరిష్కారోద్యోగికీ ఆదేశం ఇవ్వాలని వారికోరిక.

ఉభయపక్షాలూ అంగీకరించిన పరిష్కారాన్ని, వారు ఒప్పందం చేసుకొన్న కాలవ్యవధిలో తిరగతోడడానికి వారిక్రామిక తగాదాల చట్టం అంగీకరించదని శ్రీ దీక్షిత్ పిటీషనును తోసివేశారు.

చీరాల మున్సిపాల్టీకి స్పెషల్ ఆఫీసరు

చీరాల, జూలై 3

చీరాల మునిసిపాలిటీలోని 17 వార్డులకు ఎన్నికలను నిలుపుచేయాలని ఆంధ్రహైకోర్టు ఆదేశించిన అనంతరం ఆంధ్రప్రభుత్వం మునిసిపల్ కమిషనరును స్పెషల్ ఆఫీసరుగా మునిసిపాలిటీని నిర్వహించడానికి నియమించింది.

మున్సిపల్ కౌన్సిల్ పరిమితి జూన్ 30 తో అయిపోయింది. కొత్త ఎన్నికలు జరగలేదు. కమిషనరు శ్రీ ఎస్. శీతారామయ్యనాయుడు స్పెషల్ ఆఫీసరుగా అధికారం తీసుకొన్నారు.

నాగప్రాంతాల పరిస్థితులు

షిల్లాంగ్, జూన్ 3

గతవారాంతంలో కోహీమా పరిసరాలలోని లుంగా గ్రామంమీద నాగజాతివారు దాడిచేసి గ్రామపుద్యోగులు ముగ్గురిని పట్టుకుపోయారు.

పదిహేనుమంది మణిపూరీ సైనికులు ఈ వార్తను కోహీమా అధికారులకందజేశారు.

ఎనభయిమంది నాగులు గ్రామంమీద దాడిచేశారనీ, తమ్ము నాగులతో చేరవలసిందిగా నిర్బంధించినా తాము అంగీకరించలేదనీ తెలియపరిచారు.

పొద్దిమా గ్రామంవద్ద భారతి సైనికులతో జరిగిన ఘర్షణలో ముగ్గురు నాగులు గాయపడ్డారని ప్రకటించబడింది. పదముగ్గురు నాగులు ఆ గ్రామాన్ని శోధించవచ్చిన సైనికులతో ఘర్షణ పడ్డారనీ, ఘర్షణ అనంతరం అడవులలోకి పారిపోయారనీ ఆ ప్రకటన తెలుపుతూంది.

కోహీమా, దిమాపూర్ రోడ్డును ఆటంకపరచడానికై శనివారంనాడు నాగులు ప్రయత్నించారని అధికార వార్తలు తెలుపుతున్నాయి. కాని అవి సాగలేదు.

చీరాల, జూలై 3

మునిసిపల్ హైస్కూళ్ళలోని ఉపాధ్యాయులకు ప్రభుత్వపు స్కేళ్ల ప్రకారం జీతాల నివ్వడానికి చీరాల మునిసిపల్ కౌన్సిల్ జూన్ 30 న అత్యవసర సమావేశం జరిపి దానిలో నిర్ణయించింది. ప్రభుత్వామోదానికి తీర్మానం పంపబడింది.

జాతీయ గ్రంథ ప్రచురణ సంస్థ : ప్రచురణ కర్తలకు పోటీ

కాబోదని శ్రీ కేస్కర్ ప్రకటన

మద్రాసు, జూలై 3

ప్రభుత్వం స్థాపించదలచిన జాతీయ పుస్తక ప్రచురణ సంస్థను గురించి ప్రచురణకర్తలు తెరవలసిన పనిలేదని కేంద్రసమాచార ప్రసారశాఖామంత్రి శ్రీ బి. వి. కేస్కర్ అన్నారు.

దక్షిణభారత భాషా గ్రంథ సంస్థ వారు ఏర్పాటుచేసిన స్వాగతసభలో ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రచురించదలచుకొన్న పుస్తకాలవంటి వానిమీద ప్రైవేట్ ప్రచురణకర్తలకు మోజు వుండదన్నారు.

"జాతీయ గ్రంథ ప్రచురణసంస్థ నేర్పరచాలనేది పండిత నెహ్రూ సూచన. ప్రాచీన, అధునాతన సాహిత్యాన్నీ, కులభిన్నలిపిలో వ్రాయబడిన శాస్త్రీయ గ్రంథాల్నీ శ్రేష్ఠమైనవానిని చౌకగా ప్రజలకు అందివ్వాలనేది దానియుద్దేశం.

"ఈ సంస్థ మీదవున్న బాధ్యతలు బహుముఖాలు. చారిత్రిక పరిస్థితుల వలన మానసికంగానూ, మేధాశక్తిలోనూ దేశంయొక్క అభివృద్ధి మొండిపడింది. పాశ్చాత్యదేశాలలో విద్యాలయాల సంఖ్యా హెచ్చే. చదువుకోవడం అనేది వాళ్ళ దినచర్యలలో భాగం అయిపోయింది. మనదేశంలోకూడా ఆ స్థితి సృష్టించాలి. దానికోసం చౌకగా పుస్తకాలు అందించాలి.

"మరొకటికూడా ఉంది. స్వాతంత్ర్యం సాధించినాక దేశంలో సాహిత్యమూ, ఆలోచనా ధోరణీ విపరీతంగా ఉజ్జీవంపొందుతున్నాయి. ఆర్థికరంగంలో వస్తున్నంత తీవ్రంగానూ అదీవుంది. ప్రాంతీయభాషలు రాజ్యాంగచట్టంలో గుర్తించబడ్డాయి. రాజకీయంగానూ, ఆర్థిక, సామాజిక రంగాలలోనూ అది బాగా వృద్ధిపొందేటందుకన్నో అవకాశాలు ఏర్పడ్డాయి. స్వాతంత్ర్యానికి పూర్వం సాహితీరంగంలోనూ, కొంతవరకు రాజకీయ ప్రచారానికీ మాత్రమే అవి పరిమితమై వుండేవి.

"మానసికంగా వచ్చిన ఈ నూతనోత్తేజకర దశలో అనేకమంది భావుకులు బయలుదేరారు. వారి భావనాబలం బహుముఖాల విస్తరిస్తూంది. వారిని వారిమానాన వదిలి భుజబలం వుంటే బ్రతకనుని తోసెయ్యడం సరికాదు. వారినిప్పుడు ప్రచురణకర్తలు నానాఇబ్బందీ పెడుతున్నారు. ప్రచురణకర్తలస్థితికూడా అంత బాగాలేదు. ఫలితం ఏమనుకుంటాంటే రచయితతో చేరం, వారు మాటుతూ పనిచేయడేరు. ఈ పరిస్థితులలో ఏభాషా సాహిత్యమూ వృద్ధి పొందలేదు."

ఈ దృష్టితో ప్రభుత్వమే పుస్తక ప్రచురణకు సిద్ధంఅవుతూందని శ్రీ కేస్కర్ అన్నారు.

దక్షిణభారత భాషా గ్రంథ సంస్థ జనరల్ మేనేజరు శ్రీ జి. వి. కృపానిధి మంత్రికి స్వాగతం ఇస్తూ ప్రభుత్వం చౌకగా అందుగా, మంచి పుస్తకాలను ప్రచురించదలచినందుకు అభినందించారు.

దక్షిణ భారత భాషాగ్రంథ సంస్థ దక్షిణ భారత విశ్వ విద్యాలయాల ప్రోత్సాహాన, ఛాత్రనిధివారి ఆర్థిక సహాయంతో నిర్వహింపబడుతున్న సంస్థ. దక్షిణాంధ్రంలో పుస్తక ప్రచురణకర్తలందరినీ చేర్చి ఒక సంఘం స్థాపించి ఈ సంస్థ ఈమధ్యనే పుస్తక ప్రచురణకు సన్నాహాలు చేస్తూంది.

ద్రవిడస్థాన్‌పై నిరాశా ప్రకటన

శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ విచారం

తిరుచిరపల్లి, జూలై 2

ద్రవిడస్థాన్ నిర్మాణాన్ని కోరుతూ ఆందోళన జరుపుతున్న ద్రవిడకళగం నాయకుడు శ్రీ ఇ.వి. రామస్వామి నాయకర్ నేడిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇంక ద్రవిడస్థాన్ కావాలనడంవలన లాభంలేదనీ తమిళరాష్ట్రం ఏర్పడుతూన్నందుకు సంతృప్తిపడి వూరుకోవలసిందేనని అన్నారు.

'ద్రందనాడు' దినోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ తమ అనుచరవర్గంలోనే కొందరు ద్రోహంచేయడం చేత ఈ పరిస్థితి ఏర్పడిందనీ, కొత్త రాష్ట్రాన్ని తమిళరాష్ట్రం అనడానికి బదులు మద్రాసు రాష్ట్రం అంటున్నారనీ శ్రీ నాయకర్ విచారం తెలిపారు.

ప్రస్తుతకర్తవ్యం "దక్షిణప్రదేశ్" నిర్మాణం జరగకుండా వ్యతిరేకించడమేనన్నారు.

ప్రభుత్వాస్తుల మార్పుపై నిషేధం

జిల్లాకలెక్టర్లకు మద్రాసు ప్రభుత్వం ఆజ్ఞలు

మద్రాసు, జూలై 3

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణసందర్భంలో మద్రాసునుండి విడదీయబడే జిల్లాలూ, ప్రాంతాలనుంచి ప్రభుత్వం ఆస్తులు తరలించి వేస్తూందనే ఆరోపణలు రాకుండా వ్యవహరించవలసిందని మద్రాసుప్రభుత్వం జిల్లాకలెక్టర్లకూ, ప్రభుత్వకార్యాలయాల అధికారులకూ తెలియపరచింది.

పాకిస్తాన్ విమానం ఒకటి బుధవారంనాడు శాంతాక్రుజ్ విమానాశ్రయంలో కొద్దిగా జెర్కుతిన్నది. అయితే ఎవ్వరికీ ప్రమాదంలేదు.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, లకింగ్ హోం పేట, విజయవాడ. సంపాదకవర్గం :— మోటూరు హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు.